RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :233 మంగళవారం , డిసెంబర్ 16, 2025, పేజీలు -20 వెల :5/-



# జిహెచ్ఎంసిలో వార్డుల పునర్విభజన

## భారీగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేతలు

## ప్రధానంగా ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యేల అభ్యంతరం

**తెలంగాణపత్రికప్రతినిధి:** జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై భారీగా అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల శివారు ప్రాంతాలను విలీనం చేయడంతో 300 వార్డులు ఏర్పాడ్డాయి. అయితే దీనిపై అభ్యంతరాల స్వీకరణ సోమవారంతో పూర్తి అయ్యింది. ఈ క్రమంలో మంగళవారం బల్దియా ప్రత్యేక కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ కౌన్సిల్‌లో కార్పొరేటర్ల అభిప్రాయాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తీసుకోనున్నారు. తద్వారా వార్డులు




పనుర్విభజన ఏమైనా ఉంటే చేస్తారు. ఇప్పటి వరకు 1,328 అభ్యంతరాలు వచ్చాయి. ఆదివారం ఒక్కరోజే 227 అభ్యంతరాలు స్వీకరించారు అధికారులు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ ఆఫీసుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలోనే వార్డుల విభజనపై -మిగతా2లో

# ముగిసిన తుది విడత పంచాయతీ

# ఎన్నికల ప్రచారం

**-17న పోలింగ్...**
**మూడ్రోజులపాటు మద్యం బంద్**
**-ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**




**తెలంగాణపత్రికప్రతినిధి:** రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎలక్షన్ డిసెంబర్ 17న జరగనుంది. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఇవాళ్టితో ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది.తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు-మిగతా2లో

# కామారెడ్డి జిల్లాలో దారుణం

**గెలిచిన సర్పంచ్ తమ్ముడి దాష్టీకం**
**ఓడిన సర్పంచ అభ్యర్థి తదితరులపై ట్రాక్టర్‌తో దాడి**
**దాడిలో పలువురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. అప్పుడే కక్షలు కార్పణ్యాలు బయటపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమాతో బరిలోకి దిగిన అనేక మంది ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయి. సర్పంచ్ ఎన్నికల కోసం భారీగా డబ్బులు వెచ్చించి ప్రచారాలు నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు.ఇంత చేసినా కూడా కొంతమందిని మాత్రమే సర్పంచ్ పీఠం వరించింది. మరికొందరు గెలుస్తామని ధీమాగా ఉన్నవారు సైతం ఓటమి చెందారు. ఇదిలా ఉండగా కొన్ని -మిగతా2లో

# గాయకుడు బాలు అందరివాడు



- మన తెలుగవాడు కావడం గర్వకారణం
- స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం
- బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

**తెలంగాణపత్రికప్రతినిధి:** ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం -మిగతా2లో

# జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

**హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్**
**నేడు విచారణ జరపనున్న హైకోర్టు**




**తెలంగాణపత్రికప్రతినిధి:** జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు.డివిజన్ల పునర్విభజనలో -మిగతా2లో

# పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

- బిఆర్ఎస్ రెండోవిడతలోనూ అద్భుత ఫలితం
- కాంగ్రెస్ మోసాలతో ప్రజలు విసుగెత్తారు
- రేవంత్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టం
- పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపిన కెటిఆర్



**తెలంగాణపత్రికప్రతినిధి:** రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని ప్లలె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి -మిగతా2లో

# ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన

**రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఢిల్లీ:** ఆదివారం ఓటు చోర్ గద్దె చోడ్ నినాదంతో దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ జిల్లాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. -మిగతా2లో

# చాకలి ఐలమ్మ వర్సిటీలో లైంగిక వేధింపులు

## వేధింపులపై కమిటీతో విచారణ

## మహిళా వర్సిటీ ప్రిన్సిపల్ వెల్లడి

**తెలంగాణపత్రికప్రతినిధి:** కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో లైంగిక వేధింపుల వ్యవహారం కలకలం రేపింది. అయితే ఈ ఆరోపణలపై వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని స్పందించారు.మెస్ ఇంచార్జ్ వినోద్ తప్పు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులతో పాటు యూనివర్సిటీ నుంచి ప్రత్యేక కమిటీని వేసి విచారిస్తున్నామన్నారు. విద్యార్థులపై వేధింపులు జరిగాయని స్థానిక పోలీసులు ఇప్పటికే సమాచారం అందించారని..వేధింపులపై హాస్టల్ వార్డెన్‌కు, ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు గతంలో ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని తెలిపారు. మెస్ ఇంచార్జ్ వినోద్‌పై గతంలో ఎలాంటి ఆరోపణలు లేవని అన్నారు. -మిగతా2లో



# రోడ్డు దాటుతుండగా కారు ఢీ

## వైద్య విద్యార్థిని దుర్మణం

**తెలంగాణపత్రికప్రతినిధి:** నగరంలోని హయత్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనలో ఎంబీబీఎస్ విద్యార్థిని ఐశ్వర్య మృతిచెందారు. ఆర్టీసీ కాలనీ వద్ద తన తండ్రి పాండుతో కలిసి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన ఐశ్వర్య, పాండును ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐశ్వర్య మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం పాండును వేరే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఐశ్వర్య మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

# స్టీల్ ఫ్యాక్టరీలో పేలుడు

**తెలంగాణపత్రికప్రతినిధి:** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్లగౌరారంలోని ఎంఎస్ స్టీల్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా.. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు -2లో



# ఢిల్లీ కాలుష్యంపై

## ఈనెల 17న సుప్రీం విచారణ

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఢిల్లీ దేశ రాజధానిలో తీవ్ర అనారోగ్యానికి గురిచేసేలా గాలి నాణ్యతలు నమోదవుతున్నాయి. గాలి కాలుష్యంపై నమోదైన పిటిషన్‌ను డిసెంబర్ 17న విచారణ జాబితాలో చేర్చనున్నట్లు సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. గాలి కాలుష్య నివారణ చర్యలు అమలులో ఉన్నప్పటికీ, అధికారులు వాటిని సరిగ్గా అమలు చేయకపోవడమేప్రధాన సమస్య అని -మిగతా2లో



# ఎన్నికల అధికారిపై గ్రామస్థుల ఆగ్రహం

**గదిలో బంధించడంతో పోలీసుల జోక్యం**




**తెలంగాణపత్రికప్రతినిధి:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల హడవుడి నడుస్తుంది. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం.. సీతారామపురం గ్రామంలో ఎన్నికల అధికారి నాగరాజును గ్రామస్థులు ఓ గదిలో బంధించారు. ఎన్నికల అధికారి ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని.. ఉపసర్పంచ్ పదవిని ముందుగానే ప్రకటించారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నాగరాజు వ్యవహారంపై గ్రాస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ -మిగతా2లో

# కామారెడ్డి జిల్లాలో దారుణం

-మొదటిపేజీ **తరువాయి:** ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు కక్షలకు దారి తీశాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే కామారెడ్డిలో మాత్రం అంతా రివర్స్ అయ్యింది. గెలిచిన అభ్యర్థికి చెందిన బంధువులు.. ఓడిపోయిన అభ్యర్థిపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేయడం సంచలనంగా మారింది. జిల్లాలోని సోమార్‌పేటలో ఎన్నికల కక్షలు భగ్గుమన్నాయి. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి బాలరాజును గెలిచిన సర్పంచ్ తమ్ముడు ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఐదుగురుకు గాయపడ్డారు. వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గెలిచిన అభ్యర్థి పాపయ్య తమ్ముడు చిరంజీవికి, ప్రత్యర్థి బాలరాజు వర్గంతో గొడవ జరిగింది. చిన్న గొడవ కాస్తా చిలికి చిలికి గాలివానగా మారింది. ఆవేశంతో ఊగిపోయిన గెలిచిన అభ్యర్థి తమ్ముడు.. బాలరాజును ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఓడిన అభ్యర్థి బాలరాజుతో పాటు గంజి భారతి, బాలమణి, స్వరూప, పద్మ సత్యవ్వలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

-మొదటిపేజీ **తరువాయి:** కార్యక్రమం అనంతరం ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేనేత అల్లికతో తయారుచేసిన ఖర్గే చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఖర్గే సూచించినట్లు డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఖర్గే సూచించినట్లు తెలిపారు.

## చాకలి ఐలమ్మ వర్సిటీలో లైంగిక వేధింపులు

-మొదటిపేజీ **తరువాయి:** లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు ఎవరో తెలియదని చెప్పారు. ఫిర్యాదు చేసిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోని టార్గెట్ చెయ్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సమస్యలుంటే మొదటగా తమకు చెప్పాలని కోరారు. విద్యార్థులు అభద్రతా భావానికి గురి కావద్దని సూచించారు. యూనివర్సిటీ, హాస్టల్ మెస్‌లో విద్యార్థుల వసతులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. హాస్టల్‌లో తక్కువ స్థలంలో ఎక్కువ మంది విద్యార్థులు వసతి ఉంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాలు కొరత వేధిస్తోందని చెప్పారు. ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని కోరారు.

# స్టీల్ ఫ్యాక్టరీలో పేలుడు

-మొదటిపేజీ **తరువాయి:** వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనాస్థలికి వెళ్లేందుకు ప్రయత్నించిన కార్మికులు, గ్రామస్థులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. మృతుడికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## ఢిల్లీ కాలుష్యంపై ఈనెల 17న సుప్రీం విచారణ

-మొదటిపేజీ **తరువాయి:** అధికారులు వాటిని సరిగ్గా అమలు చేయకపోవడమే ప్రధాన సమస్య అని సీనియర్ న్యాయవాది అప్రజిత సింగ్ చేసిన వాదనల్ని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జోరుమల్య బాగ్చి, విపుల్ ఎం పాంచోలిలతో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. సుప్రీంకోర్టు ఏదైనా ఆదేశించే వరకు.. ఇప్పటికే ఉన్న ప్రోటోకాల్‌లను అధికారులు పాటించరని న్యాయవాది అప్రజిత సింగ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఈ పిటిషన్ ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ముందుకు వస్తుంది అని సిజెఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బహిరంగ క్రీడా కార్యకలాపాలు నిర్వహించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ పాఠశాలలు వాటిని నిర్వహిస్తున్నాయని, దీంతో పిల్లలు ఆరోగ్యం దెబ్బతింటుందని మరో న్యాయవాది ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## ఎన్నికల అధికారిపై గ్రామస్థుల ఆగ్రహం

-మొదటిపేజీ **తరువాయి:** ఉపసర్పంచ్ పదవిని ముందుగానే ప్రకటించారని గ్రామస్థులు ఆరోపిస్తునున్నారు. నాగరాజు వ్యవహారంపై గ్రాస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని గదిలో బంధించారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘటనపై అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయమై ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు సంబరాలు చేసుకుంటే.. ఓడిన అభ్యర్థులు కొన్నిచోట్ల ఆందోళన చేస్తున్నారు. తమ వద్ద డబ్బు తీసుకొని వేరే వాళ్లను గెలిపించారని ఆరోపిస్తూ.. తిరిగి డబ్బు చెల్లించాల్సిందిగా ఓటర్లను ఒత్తిడి చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడుతున్నారు. వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్15: (తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామ పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులు బెస్త సారయ్య,బతిని రాజు, మిన్నూర్ లతలకు యూసుఫ్ పేట బీజేపీ సీనియర్ నాయకులు బోల సత్యనారాయణ, ఉప్పరి సాయిబాబా,తోట అనంతి లు,గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# జీహెచ్‌ఎంసిలో వార్డుల పునర్విభజన

-మొదటిపేజీ **తరువాయి:** ఈ నేపథ్యంలోనే వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపడానికి జీహెచ్‌ఎంసీకి క్యూ కట్టారు నగర ఎమ్మెల్యేలు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కార్పొరేటర్లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సమావేశం అయ్యారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా చేయాలంటూ మేయర్‌కు వినతిపత్రం ఇచ్చారు కాంగ్రెస్ కార్పొరేటర్లు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటలకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలవనున్నారు. నగర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు. వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపనున్నారు. జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వార్డుల విభజనపై తమకు కన్ఫ్యూజన్ ఉందని తెలిపారు. డీ లిమిటేషన్‌పై అభ్యంతరం తెలపడానికి కమిషనర్‌ను కలిశామని వెల్లడించారు. కనీసం తమకు సమాచారం లేకుండానే, ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండానే డీ లిమిటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డీ లిమిటేషన్‌పై కార్పొరేటర్లలో ఆవేదన ఉందని చెప్పుకొచ్చారు. తమ అభ్యంతరాలు మేయర్, కమిషనర్‌కి లిఖిత పూర్వకంగా ఇచ్చామని వివరించారు. జీహెచ్‌ఎంసీ విస్తరణ జరగడం బాగుందని.. కానీ తమకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని... వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. డివిజన్ల విభజనపై ఎలాంటి సమస్యలు ఉన్నాయనే అంశాలు గుర్తించామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కొన్ని డివిజన్‌లలో ఎక్కువ ఓట్లు మరికొన్ని డివిజన్‌లలో తక్కువ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రతి విషయాన్ని మేయర్, కమిషనర్‌లకు వివరించామని అన్నారు. కౌన్సిల్‌లో అభ్యంతరాలపై వివరంగా చర్చిస్తామని తెలిపారు. వార్డులు మార్పు చేయడానికి ఏం అవకాశం ఉందో గుర్తించాలని అన్నారు. హద్దులు తెలియకుండా అధికారులు వాటిని ఖరారు చేశారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.

# ముగిసిన తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం

-మొదటిపేజీ **తరువాయి:** తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్‌ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి.

## గాయకుడు బాలు అందరివాడు

-మొదటిపేజీ **తరువాయి:** అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

# జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

-మొదటిపేజీ **తరువాయి:** డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్‌ఎంసీ డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్‌ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్‌ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్‌ఎంసీలో పునర్విభజన పక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ పక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్‌ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్‌ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్‌ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్‌ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

-మొదటిపేజీ **తరువాయి:** ప్రభుత్వ పెద్దలు ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు.రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివని అన్నారు. నాడు బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని అన్నారు.కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అరాచకాలు, మోసాలు, అవినీతి కుంభకోణాలపై అనునిత్యం బీఆర్‌ఎస్ సాగిస్తున్న సమరాన్ని గుండెల నిండా ఆశీర్వదిస్తున్న తెలంగాణ సమాజానికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి విడిపించే ఈ పోరాటాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. నాడు బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతం అన్నారు. కష్టకాలంలో బీఆర్‌ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుంది' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఎంపీటీసీ జెడ్పీటిసి ఎన్నికల్లో మన సత్తా చాటాలి

-మెదక్ ఎంపీ రఘునందన్ రావు

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 15. తెలంగాణా న్యూస్:-





రాబోయే ఎంపీటీసీ జెడ్పీటిసి ఎన్నికల్లో మన సత్తా చాటాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. ఈ మేరకు మండల పరిధిలోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు సోమవారం మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ చారి ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్ రావు ను హైదరాబాద్ లోని తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో ఉత్తమ ఫలితాలు కనబరచలేకపోయామని రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికలలో బిజెపి గుర్తుతో పోటీ ఉంటుంది కాబట్టి మన సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు. అంతిమంగా 15 ఎంపీటీసీ స్థానాలు జెడ్పీటిసి స్థానం కైవసం చేసుకునే దిశగా బిజెపి నాయకులు పోరాటం చేయాలని దిశా నిర్దేశం చేశారు. మండలంలో త్వరలో బిజెపిలోకి భారీగా చేరికలు ఉంటాయని బిజెపి మండలంలో బలోపేతమై తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గాజుల గూడెం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ కాండేట్ పుట్టల మల్లేశం ఎంపీ మరియు మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో బిజెపిలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, ఉపాధ్యక్షులు బాగేష్,మల్లేశం, నాగభూషణం,గౌస్, మండల నాయకులు సాయిలు, మురళి, బాబు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొగుళ్లపల్లి లో బి ఆర్ఎస్ పార్టీ కి షాక్

**-ఆ పార్టీ నీ వీడి బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**పొగుళ్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు భైరవైన చిరంజీవి**

పెద్దగూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబరు 15. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ములుగు అసెంబ్లీ నియోజక వర్గం కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, పొగుళ్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు భైరబోయిన చిరంజీవి ఆ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి. తదానంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రం లో గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం దూసుకుపోతుంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చరిత్రలో ఎన్నడు లేని విధంగా, మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి ప్రతి సంక్షేమ పథకంలో వారికే అవకాశం ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యమును తెచ్చారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు సౌకర్యం కల్పించి, ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా అన్నం తినాలని సంకల్పంతో, ప్రతి మనిషికి ఆరు కిలోల సన్న బియ్యాన్ని అందించిన ఘనత రేవంత్ సర్కార్ కు చెందుతుంది. కొత్తగూడ ఏజెన్సీ ప్రాంతంలో మంత్రి సీతక్క అధికారంలోకి రాగానే, ప్రతి గ్రామ గ్రామాన గడప గడపకు స్వేచ్ఛ హక్కు కలిగింది. పోడు భూములు దున్నుకునే స్వేచ్ఛ కలిగింది. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని నీటి సౌకర్యం కొరకు, గత ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరే అన్న సందర్భంలో.. నేడు ప్రతి వ్యవసాయ దారుడు వరి, మొక్కజొన్న పంట సాగు కొరకు బోర్లు వేయించుకున్న సందర్భం మనందరం చూసాము. అతి త్వరలోనే ఏజెన్సీ ప్రాంతంలో రెండు పంటలు పండించేందుకు నీటి సౌకర్యం కల్పించే బాధ్యత సీతక్క తీసుకుంది. త్వరలోనే మన ప్రాంతం పాడి పంటలతో అభివృద్ధి చెందుతుంది. స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని సీతక్కకు కానుకగా ఇచ్చి, ప్రాంత అభివృద్ధికి తోడుంటామని అన్నారు.



దానికి ప్రతి పౌరుడు, మహిళలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. భైరబోయిన చిరంజీవి మాట్లాడుతూ... అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఏదో చేస్తారని ఊహించాము. ఏదైనా అభివృద్ధి చేయాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ఇప్పుడు మనకు పంచాయతీరాజ్, గ్రామీణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మనకు ఎమ్మెల్యేగా ఉండటం అదృష్టం అన్నారు. వారు చేస్తున్న అభివృద్ధి పనులకు నేను ఫిదా అయ్యాను. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరడంజరుగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేటలో ఎమ్మెల్యే సునీత రెడ్డి కాన్వాయ్ ని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు.

**-కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కార్యకర్తల బాహాబాహీ.**

**-రంగంపేటలో ఉద్రిక్తత.**

తెలంగాణ పత్రిక/ కొల్చారం :



మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం చివరి రోజైన సోమవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పాటలతో బతుకమ్మ ఆడుతూ ఉండగా రంగంపేట లో ఎన్నికల ప్రచారం కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాన్వాయ్ వచ్చింది. ఎమ్మెల్యే కాన్వాయ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డుపడడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కారు నుండి దిగి నడుచుకుంటూ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం కోసం రంగంపేట కింది బజార్ వైపు వెళ్లారు. అయినప్పటికీ ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. సమయానికి కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ స్పందించి వర్గాలను తన సిబ్బందితో కలిసి నెట్టివేసి శాంతింపజేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

## ఆ ట్రిక్ కొట్టిన సిపిఐ ఎంఎల్ సర్పంచ్ అభ్యర్థి మోడెం శ్రీలత

సర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 15 తెలంగాణపత్రిక



దుగ్గొండి మండలంలో రెండో విడత సాధారణ ఎన్నికలలో తిమ్మంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా 935 ఓట్లతో ఘనవిజయం సాధించిన మోడెం శ్రీలత, తిమ్మంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించుటకు కృషిచేసి భారీ మెజారిటీ ఇచ్చిన తిమ్మంపేట గ్రామ అక్కలకు, అన్నలకు మా గెలుపుకు నిద్రాహారాలు మాని కృషి చేసిన కార్యకర్తలకు ప్రజలకు, సానుభూతిపరులకు, ఉద్యమ సహచరులకు కొంతమంది మిత్రులు బహిరంగముగా కాకుండా నా వెనక వెన్నంటి ఉండి సహకరించిన అందరికీ పేరుపేరునా విప్లవాభి వందనాలు. మాపై నమ్మకంతో తిమ్మంపేట గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 2374 ఓట్లు పోల్ కాగా 1586 ఓట్లు మా కత్తెర గుర్తుపై ఓటు వేసి 935 ఓట్ల మెజారిటీతో గెలిపించినందుకు 12 వార్డులకు గాను 11 వార్డ్ మెంబర్లను భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నాము. తిమ్మంపేట గ్రామ అభివృద్ధి కోసం మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం నీతిగా నిజాయితీగా పనిచేస్తామని మీ అందరికీ మరొకసారి విప్లవ అభివందనాలు తెలుపుచున్నాము.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా!

**-గిరిపురం గ్రామం అభివృద్ధి చేయడమే తమ ఏకైక లక్ష్యం**

**-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాదావత్ నీలాసైదులు**

డోర్నకల్,డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక)

మరిపెడ మండలంలో ఈ నెల 17న జరిగే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో గిరిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినీ బాదావత్ నీలాసైదులు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వార్ధపరులకు స్థానం కల్పించకుండ నిస్వార్థ సేవ చేస్తున్న నాయకులకు పట్టం కట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే సూచనలు సలహాలు మేరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ ఒక్క చిన్న సమస్య కూడా ప్రజలు ఇబ్బంది పడకుండా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పాటు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఐదు లక్షల రూపాయలకు ఇంటి నిర్మాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని అదే విధంగా రైతు భరోసా పథకం కింద ఎకరాకు 6000 రూపాయలు రైతులకు చెల్లిస్తూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ గిట్టుబాటు ధరతో పాటు రైతు బోనస్ అందిస్తుందని అన్నారు. వీటితోపాటు రైతు భీమా రైతు రుణమాఫీ వంటి అనేక పథకాలను ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడం జరిగిందని ఈ ఎన్నికల్లో నిరంతరం ప్రజాసేవ కోసం పనిచేసే నాయకునికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.గిరిపురం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని బాదావత్ నీలాసైదులు అన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి డబ్బులు మందు వంపిణీ



చేసి ఓట్లు వేయించుకునే నాయకులకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధికి ప్రధాన పేరుపొందిన గ్రామాలు పురోగతి సాధిస్తాయని అందుకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని ప్రజలకు సూచించారు. మాయ మాటలకు ప్రజలు అమాయకంగా బలికావద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు అమలు కానీ సాధ్యం కానీ మాటలు చెప్పి ఓట్లు దండుకొని తర్వాత గ్రామ అభివృద్ధి పట్టించుకోకుండా పోయే నాయకులను గుర్తించాలని సూచించారు.

# గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తా రాజగోపాల్ రెడ్డి

**-ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ రమాదేవి**

చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 15

చండూరు మండలం ఇడికూడ గ్రామ నూతన సర్పంచ్ ఎన్నికైన పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్ రెడ్డి, దంపతులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డిని, హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో పాల్వాయి రమాదేవి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆమె ఎమ్మెల్యేను కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరగా, అభివృద్ధికి తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అమాయకుడి ప్రాణం తీసిన అతివేగం

తెలంగాణ పత్రిక/కొల్చారం/:



వేగంగా వచ్చిన కారునడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన కొల్చారం మండలం పోతన్ శెట్టిపల్లి టీ పాయింట్ వద్ద సోమవారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లాకు చెందిన శ్రీధర్ రెడ్డి ఘనపూర్ ఐఎంఎల్ డిపోలో పని చేస్తున్నాడు. విధుల్లోకి వెళ్తున్న క్రమంలో బైక్ ఆపుకొని టీ తాగేందుకు నడుచుకుంటూ వెళ్తుండగా హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీధర్ రెడ్డికి తీవ్ర గాయాలై మృతి చెందగా కారు రోడ్డు కిందకు వెళ్లిపోయింది. అతి వేగం వల్లనే ప్రమాదం జరిగినట్టు సమాచారం. కారులో ఫ్లవర్ డెకరేషన్ కోసం వేస్తున్న వాళ్ళు ఉన్నట్టు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వారు అక్కడి నుంచి వెళ్లిపోయినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రచారంలో దూసుకుపోతున్న రామిడి శైలజ - వెంకట్రాంరెడ్డి

ఎలిగేడు, డిసెంబర్15, (తెలంగాణ పత్రిక) -



ఎలిగేడు మండల్ ముప్పిరితోట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామిడి శైలజ వెంకట్రాంరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆ గ్రామ ప్రజల పూర్తి మద్దతు లభిస్తుండగా ఆమె ప్రచారంలో ముందంజలో ఉంది. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఎలిగేడు మండల్ ముప్పిరి తోట గ్రామంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామ ప్రజలను కోరారు. ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, వంటి పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాబోయే మరో మూడు సంవత్సరాలతో పాటు, వచ్చే పది సంవత్సరాల కాలం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామిడి శైలజ వెంకట్రాంరెడ్డి గుర్తు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు. అనంతరం ప్రతి ఇంటి గడపగడప తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల సంతోష్ రావు, పెద్దపెల్లి దేవరాజ్, కోట లాలయ్య, స్పందన వేణి తిరుపతి యాదవ్, ముత్యం శంకరయ్య, కందుల కొమురయ్య, ఆషాడం వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేవంత్ ప్రజా పాలనకు పంచాయితీ ఫలితాలే నిదర్శనం - నగేష్ రెడ్డి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 15, తెలంగాణ పత్రిక



సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రజాపాలన ఎంత విజయవంతంగా చేస్తున్నారో ప్రజలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారో తెలపడానికి సర్పంచ్ ఫలితాలే నిదర్శనం అన్నారు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి.. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మొదటి రెండు విడతల పంచాయితీ ఎన్నికల ఫలితాలపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు.. తొలి విడత సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన విధంగానే రెండో విడతలో కూడా అత్యధిక స్థానాలు గెలిచి ముందంజలో ఉందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించారని వ్యాఖ్యానించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నెరవేర్చే విధంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామనీ పేర్కొన్నారు. రెండవ విడతలో జరిగిని 196 సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దాదాపు 137 స్తనాలు కైవసం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇందులో దాదాపు సగం స్థానాలు ఎన్నికల కంటే ముందే కాంగ్రెస్ అభ్యర్థులకు ఏకగ్రీవం అయ్యాయనీ తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూనే ఇందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు ఓటు వేసి కాంగ్రెస్ నాయకులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు..

తెలంగాణ పత్రిక



## కొత్తపల్లి సర్పంచ్, వార్డు సభ్యులకు

-పద్మాదేవేందర్ రెడ్డి అభినందనలు



పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 15: (తెలంగాణ పత్రిక )

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన కుమ్మరి పద్మ-జగన్‌తో పాటు వార్డు సభ్యులు సోమవారం హైదరాబాద్ కొంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలాస ఉపసర్పంచ్ కు అభినందనలు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 15

పోలాస ఉపసర్పంచ్ సంగ తిరుపతిని కలిసి అభినందనలు తెలిపిన మిత్రులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలాస గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలు గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తానని తిరుపతి తెలిపారు. తిరుపతి ఎన్నిక పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నకరికంటి బాబు మృతి బాధాకరం. కుటుంబానికి 10,వేల రూపాయల ఆర్థిక సాయం.

-బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మల్లెబోయిన అంజి యాదవ్



అనంతగిరి : డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

నకరికంటి బాబు మృతి బాధాకరం సోమవారం అనంతగిరి మండలంలోని మృతుని కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ ఆదేశానుసారం ఆయన సోదరుడైన బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెబోయిన వెంకటేష్ బాబు మృతుని యొక్క కుటుంబాన్ని పరామర్శించి 10,వేల రూపాయలను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి పరామర్శించి అండగా ఉంటానని సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నకరికంటి సుందర్రావు, ఎల్లయ్య, మారుతి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఇంగ్లిష్ డే వేడుకలు

రామడుగు, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):




రామడుగు మండలం వెలిచాల గ్రామం సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన ఇంగ్లిష్ డే వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే పలు స్కిట్స్, ఎగ్జిబిట్స్ నిర్వహించగా, వాటి ద్వారా ఇంగ్లిష్ భాష ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయని తెలిపారు. ఇంగ్లిష్ డే నిర్వహణతో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే కుతూహలం పెరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో ఇంగ్లిష్ మాట్లాడే అలవాటు చేసుకుంటే భాషపై పట్టుసాధించడం సులభమవుతుందన్నారు.

# ఘనంగా మమ్మలనేని రాజశేఖర్ జన్మదిన వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 15.





కోటగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆడికేష్ లింగమయ్య దేవాలయ నిర్మాణ దాత ఆలయ కమిటీ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ 57వ. జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీనివాసరావు మాట్లాడుతూ..... ముమ్మలనేని రాజశేఖర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో జీవించాలని కోరారు. ఆయన వంద సంవత్సరాలు జీవించి జన్మదిన వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని దేవుని వేడుకున్నామన్నారు. ఆయన చదువుకున్న పాఠశాలలో మౌలిక వసతుల కొరకు ఆయన సొంత డబ్బును పొదుపు చేసిన వచ్చిన వడ్డీతో పాఠశాలలోని మౌలిక వస్తువులకు పాఠశాల మరమ్మతుల పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. పాఠశాలలోని బాలికలకు 200 మందికి పెన్నులు ప్యాడ్స్ లాంగ్ నోట్ బుక్స్ అందజేశామన్నారు. అనంతరం స్వీట్లు అరటి పండ్లను పాఠశాల బాలికలకు ఉపాధ్యాయ బృందానికి సిబ్బందికి పంచిపెట్టారు . ముమ్మలనేని రాజశేఖర్ జన్మదిన్నాని సందర్భంగా గుమ్మడి ఆశ్రమం నందు విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లను పంచిపెట్టడం జరిగిందన్నారు. లింగమయ్య దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసు బాబు తాజా మాజీ సర్పంచ్ దేగం హన్మంతు ఓలే లింగప్ప పటేల్ సుద్దులం శివ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సవితరాణి ఉపాధ్యాయ బృందం గుమ్మడి ఆశ్రమం నిర్వాకులు నీరడి మధు అడికేష్ లింగమయ్య దేవాలయ కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకం

– భాగిర్దిపేట క్రాస్ రోడ్డులో వీరభద్ర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 15



వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం భాగిర్దిపేట క్రాస్ రోడ్డులో ఎస్బిఐ భూపాలపల్లి వారి సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ వీరభద్ర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించాలంటే ఇలాంటి పరిశ్రమలు మరింతగా అవసరమని అన్నారు. ఈ రైస్ మిల్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రైతులకు రవాణా ఖర్చులు తగ్గి లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి అనుకూల విధానాలు అమలు చేస్తోందని, స్థానిక పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రామన్నగూడెం గ్రామ సర్పంచ్ గుగులోత్ రవళిక – వీరూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన మండలంలోని మొదటి విడత ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను భారతీయ జనతా పార్టీ మేడపటి ప్రకాష్ రెడ్డి సన్మానించడం జరిగింది.

తెలంగాణ పత్రిక. బోధన్. డిసెంబర్. 15.







నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని సర్పంచ్ ఎలక్షన్లు గెలిచిన అభ్యర్థులు మరియు వార్డ్ మెంబర్లు బిజెపి పార్టీలో చేరి కండువా వేసుకోవడం అలాగే గెలిచిన అభ్యర్థులకు సన్మానించడం జరిగింది మందర్ నా గ్రామం నుండి గంగాధర్ సర్పంచ్ గా బిజెపి నుండి గెలవడం జరిగింది అలాగే ఎడపల్లి గ్రామం నుండి బిజెపి బలపరిచిన అభ్యర్థి సర్పంచుల గెలవడం మరియు వార్డ్ మెంబర్లు కూడా గెలవడం చుట్టుపక్కల గ్రామాలలో చాలామంది బిజెపి తరపున పోటీ చేసిన వారు చుట్టుపక్కల గ్రామాలలో చాలామంది బిజెపి తరపున పోటీ చేసిన వారు గెలవడం జరిగింది గెలిచిన వారందరికీ శాలువాతో సన్మానం పూలదండలు వే యడం మేడపటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి బోధన్ లో బలాపరచుకోవడం అంతేకాకుండా ఎంపిటిసి జెడ్పిటిసి కౌన్సిలర్స్ అన్నిటిలలో కూడా బిజెపి పార్టీని గెలిపించాలని ఆయన అన్నారు బిజెపి పార్టీలో గెలిచిన అభ్యర్థులందరూ కలిసి పండగ వాతావరణం గా మారింది.

# ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలి

-ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన మండల బిజెపి నాయకులు

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్15:(తెలంగాణ పత్రిక)







రానున్న ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. సోమవారం పాపన్నపేట మండల బిజెపి నాయకులు ఆయన స్వగృహం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు సత్తా కనపరచలేకపోయారని, రానున్న ఎంపిటిసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో బిజెపి గుర్తుతో పోటీ ఉన్నందున సత్తా చాటాలని, 15 ఎంపీటీసీ స్థానాలు, జడ్పీ స్థానం కైవసం చేసుకునే దిశగా మండల నాయకులు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. త్వరలో బిజెపిలోకి భారీ చేరికలు ఉంటాయని, మండలంలో బిజెపి పార్టీ బలోపేతమై తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గాజుల గూడెం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పుట్టల మల్లేశం ఎంపీ ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పుకున్నారు. మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, ఉపాధ్యక్షులు భాగేష్, మల్లేశం, నాగభూషణం, గౌస్, సాయిలు, మురళి, బాబు, శంకరయ్య తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండలం గర్షకుర్తి గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు సోమవారం గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతనంగా పార్టీలో చేరిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో ప్రజాప్రతినిధులు పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా సాగుతోందని చెప్పారు. తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో దాది మోహన్, గజ్జెల రేవతి-రవి, చిందం శ్రీనివాస్, వేముల ధనలక్ష్మి, చిప్ప స్రవంతి-సురేశ్, దూస మధు, చిప్ప కమల, కట్ట కావ్య శ్రీ-వేణు, రామిడి శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, చిప్ప చక్రపాణి, శ్రీనివాస్, గుండ రాజేశం, దూస రాజు, సుధాకర్, కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఆశీర్వదించండి సదా మీ సేవలో - సిద్ది తిరుపతి యాదవ్

ఎలిగేడు, డిసెంబర్15, (తెలంగాణ పత్రిక) -

ఈనెల 17వ తేదీన జరిగే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అయిన సిద్ధి తిరుపతిని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓటర్ మహాశయులను కోరారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వార్థపరులకు స్థానం కల్పించకుండా నిస్వార్థమైన సేవ చేస్తున్న మన సిద్ధి తిరుపతి యాదవును పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 500 రూపాయలకే



గ్యాస్ సిలిండర్ తో పాటు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఐదు లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా రైతు భరోసా పథకం కింద ఎకరాంకు 6000 రైతులకు చెల్లిస్తూ, రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ గిట్టుబాటు ధరతో పాటు, బోనస్ అందిస్తున్నామని అన్నారు. వీటితో పాటు రైతు బీమా, రైతు రుణమాఫీ, వంటి అనేక పథకాలు ఇచ్చే హామీ మేరకు అమలు చేయడం జరిగిందని ఎన్నికలలో నిరంతరం ప్రజాసేవ కోసం పని చేసే నాయకుడికి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజల అందరి పైన ఉందని పిలుపునిచ్చారు.

# యువత ఆశలు... స్థానిక పాలనలో కొత్త ఊపు

-యువత ఆలోచనల్లో పెను మార్పు
-నాయకత్వ పగ్గాల కోసం ఉరకలేస్తున్న తరం!

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

సాధారణంగా స్థానిక ఎన్నికలంటే పెద్దలు, రాజకీయ అనుభవం ఉన్నవారే పోటీ చేసే వేదికగా ఉండేది. కానీ, ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు ఒక సరికొత్త దృశ్యాన్ని ఆవిష్కరించాయి. జిల్లాలో యువత ఆలోచనా విధానంలో వచ్చిన పెను మార్పుకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. చదువుకొని, ప్రపంచాన్ని చూసిన, సమస్యల పట్ల స్పృహ ఉన్న యువతీయువకులు పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి అడుగుపెట్టి, అనేక చోట్ల విజయకేతనం ఎగురవేశారు.

**యువత గెలుపు - మారుతున్న రాజకీయం**

స్థానిక ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, మునుపెన్నడూ లేని విధంగా 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సున్న అభ్యర్థులు పెద్ద మొత్తంలో గెలుపొందారు.

దీనికి ప్రధాన కారణాలు విశ్లేషిస్తే గత పాలకుల పనితీరు పట్ల అసంతృప్తి, మార్పు రావాలనే ఆకాంక్ష ఓటర్లలో బలంగా కనిపించింది. పాత రాజకీయ ధోరణులకు భిన్నంగా, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన ప్రణాళికతో వచ్చిన యువతను ప్రజలు విశ్వసించారు. సామాజిక మాధ్యమాల ప్రభావం ఈ ఎన్నికల పైన చాలా ప్రభావితం చేసింది అని చెప్పాలి యువ అభ్యర్థులు సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించుకున్నారు. తమ విద్యా నేపథ్యం, స్థానిక సమస్యలపై తమకున్న అవగాహనను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లగలిగారు.




**పారదర్శకత ఆశావహ దృక్పథం:**

రాజకీయాలకు దూరంగా ఉండే మధ్యతరగతి యువతరం కూడా ఈసారి ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంది. రాజకీయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురాగలరనే నమ్మకం ఈ యువ నాయకుల పట్ల ఓటర్లలో ఏర్పడింది. యువత రాకతో పాలనలో మార్పు ఎలా ఉండబోతోంది అనేది చాలా ముఖ్యం స్థానిక పాలనలో యువతరం పగ్గాలు చేపట్టడం అనేది ఒక ముఖ్యమైన మలుపు. వీరి రాకతో అనేక సానుకూల మార్పులు ఆశించవచ్చు. సాంకేతికత వినియోగంని ప్రజలకు అందుబాటులో ఉంచడంలో యువత సత్ఫలితాలు అందిస్తుంది అనడంలో సందేహం లేదు. యువత సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉన్నవారు కాబట్టి, పాలనా వ్యవహారాల్లో కంప్యూటరైజేషన్, ఆన్‌లైన్ సేవలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం మొబైల్ యాప్‌ల వంటివి తీసుకురావచ్చు. ఇది పాలనను మరింత వేగవంతం మరియు పారదర్శకం చేస్తుంది. సమస్యల పట్ల కొత్త కోణంలో పరిష్కారాలు అందిస్తారు అనడంలో సందేహం లేదు. పాఠశాలల్లో మెరుగైన విద్య, మెరుగైన ఆరోగ్యం, వృత్తి శిక్షణ, కాలుష్య నియంత్రణ వంటి అంశాలపై యువత దృష్టి సారించే అవకాశం ఉంది. వారికి పట్టణీకరణ, పర్యావరణ పరిరక్షణ వంటి గ్లోబల్ అంశాలపై లోతైన అవగాహన ఉంటుంది. జవాబుదారీతనం పెంచే దిశగా చర్యలు తీసుకోవడం లో ముఖ్య పాత్ర వహిస్తారు అనడంలో సందేహం లేదు. పాత తరహా రాజకీయాల్లో కనిపించే 'మామూలు' ధోరణికి భిన్నంగా, యువ నాయకులు నిర్ణయాల విషయంలో జవాబుదారీగా వ్యవహరించడానికి మొగ్గు చూపవచ్చు. ప్రతీ రూపాయికి లెక్క చెప్పడం, ప్రజలతో నిరంతర సంప్రదింపులు జరపడం అనేది వీరి పనితీరులో ప్రధానంగా కనిపించవచ్చు. పటిష్టమైన ప్రణాళిక తో ముందుకు వెళ్లడం చాలా అవసరం. కేవలం ఎన్నికల కోసం కాకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలతో యువత ముందుకు వస్తున్నారు. ఉదాహరణకు, ఐదేళ్లలో తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసుకోవడం.

**సవాళ్లు - నిలదొక్కుకోవడం ముఖ్యం**

అయితే, ఈ యువ నాయకత్వానికి సవాళ్లు లేకపోలేదు. రాజకీయాల్లో అనుభవం లేకపోవడం, పాత తరం రాజకీయ నాయకుల నుండి ఎదురయ్యే ఒత్తిడి, నిధుల కొరత వంటి సమస్యలు వీరి ముందు ఉన్నాయి. యువ నాయకులు వీటిని తట్టుకొని, కేవలం ఉత్సాహంతో కాకుండా, పరిణతితో కూడిన పాలనను అందించగలిగితేనే, ఈ కొత్త మార్పు మరింత బలంగా ముందుకు సాగుతుంది. స్థానిక పాలనలో యువతరం విజయం అనేది భారతీయ ప్రజాస్వామ్యానికి కొత్త ఆశను ఇచ్చింది. ఈ విజయం కేవలం పదవి కాదు, మార్పు తీసుకురావడానికి వచ్చిన ఒక అవకాశం అని గుర్తించి, వీరు ఎంత సమర్థవంతంగా పనిచేస్తారనే దానిపైనే స్థానిక సంస్థల భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# మూడవ దశలో మూడవ ర్యాండమైజేషన్

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, డిసెంబర్ 15,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా మూడవ ర్యాండమైజేషన్ కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షం లో నిర్వహించారు . ఈ సందర్భంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు



నిర్వహించేబాన్సువాడ నియోజక వర్గంలోని 8 మండలాలుబాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్ పెద్దకోడ్ పగల్ మండలాలకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది యొక్క మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జనరల్ అబ్జర్వర్ సమక్షం లో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్ , CPO, రఘునందన్ ,SO శివకుమార్ , జిల్లా పంచాయతీ అధికారి , కంప్యూటర్ ఆపరేటర్లు,తదితరులుపాల్గోన్నారు.

# ర్యాండమైజేషన్ ద్వారా మూడవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు

సంగారెడ్డి, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నిబంధనలను అనుసరిస్తూ ర్యాండ మైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు.



ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు.అదేవిధంగా మైక్రో అబ్జర్వర్ల ను ర్యాండమేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , మ్యాన్ పవర్ నోడల్ అధికారి, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పాపని రూపదేవి రవీందర్ ను గెలిపించాలి

– బిఆర్ఎస్ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి

ఆత్మకూర్: డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాపని రూపా రవీందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి గ్రామ ప్రజలను అభ్యర్థించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా భగవాన్ రెడ్డి తన ప్రసంగంలో ఆవేదన పూరితంగా మాట్లాడారు. గత ఐదేళ్ల క్రితం తన సతీమణి ఉపసర్పంచిగా ఎన్నికైందని ఎన్నో అవమానాలకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాగా బిఆర్ఎస్ బలపరిచిన పాపని రూపా దేవి రవీందర్ ను వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నర్సంపేట నుండి శబరిమళ కు ప్రత్యేక బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



నర్సంపేట డిసెంబర్ 15 తెలంగాణపత్రిక

తెలంగాణ రాష్ట రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ఆదివారం రోజున రాజుపేట అయ్యప్ప గురుస్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సూపర్ లగ్జరి (36సీట్లు )గల బస్సును శబరిమళ యాత్రకు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ప్రారంభించారు.నర్సంపేట నుండి మొదటి సారిగా అయ్యప్ప స్వాములకు శబరిమళ యాత్రకు ఆర్టీసీ బస్సును పంపించడం చాలా సంతోషాకరంగా ఉందని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ డిపో ఉద్యోగులు సాంబయ్య, రవీందర్, రాంబాబు, మాధవ్, యుదిస్టర్ పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రచారం నిషేధం జిల్లా కలెక్టర్

సంగారెడ్డి డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



ఈనెల 17వ తేదీన ఎన్నికలు జరిగే మండలాల్లో సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రచారం నిషేధం అమల్లోకి వస్తుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య తెలిపారు. 48 గంటల పాటు సైలెంట్ పీరియడ్ కొనసాగుతుందని ఎవరైనా ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు సర్పంచ్ అభ్యర్థులు సహకరించాలని సూచించారు. ఎవరైనా మందు కానీ, డబ్బులు గానీ పంచితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఊర్లో ఎవరు కూడా తిరగకుండా ప్రచారం చేయకుండా ఉండాలని లేనట్లయితే ప్రచారంలో దొంగచాటుగా చేసే వారిని పరిశీలించి వారికి కఠిన శిక్షలు విధించబడతాయని ఆమె సూచించారు.

## దక్షిణ కాశీలో ప్రత్యేక పూజలు చేసిన గ్రామ సర్పంచ్



భిక్కనూరు డిసెంబర్ 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల శ్రీసిద్ధరామేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా ఎన్నికైన భిక్కనూరు గ్రామ సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ సిద్ధరామేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి తమవంతు సహకారం ఉంటుందని గ్రామ సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ హామీ ఇచ్చారు, అనంతరం ఆలయం ఈవో శ్రీధర్ దేవాలయం తరపున సత్కరించారు, ఆలయంలో ఉన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు, ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ,పునర్నిర్మాణ కమిటీ వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి డైరెక్టర్లు నీల అంజయ్య, చికోటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన కన్నాపూర్ ఏకగ్రీవ సర్పంచ్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 15



సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కన్నాపూర్ గ్రామం నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పుటవర్తిని సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం మంత్రి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలియచేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ సతీష్ ని మంత్రి శాలువాతో సత్కరించి, కన్నాపూర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవమైనందున రాష్ట్ర ప్రభుత్వం నిధులు అలాగే తనవంతుగా గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందేలా చూస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసిన దమ్మపేట గ్రామపంచాయతీ పాలకవర్గం



**తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 15**

మన అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , దమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి పగడాల రమాదేవి , ఉపసర్పంచ్ శ్రీ ఆంగోతు శ్రీనివాసరావు మరియు వార్డ్ మెంబర్లు అందరూ కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ఎమ్మెల్యే తో సుదీర్ఘంగా చర్చించి, పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందిస్తూ, దమ్మపేట గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## నేడే విజయ్ దివాస్

**కామారెడ్డి, డిసెంబర్ 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

సైనిక వీరుడా నీకు వందనాలు పేరుకే దాయాధి దేశం ప్రతి సారి పక్కలో బళ్ళేం తీవ్రవాదులను ప్రేరేపిస్తూ భారత భవిత కు అడ్డుగా కుతంత్రాలు కుయుక్తులు 1965 లో.మొదలు అయ్యి 1999 కార్గిల్ వరకు చోరబాటు కు ప్రయత్నించి యుద్ధం చేసి కాశ్మీర్ రాగం పాడుతూ ముస్లిం యువత ను రెచ్చగొట్టి రచ్చ చేస్తూ పబ్బం గడుపుకోవాలని యత్నాలకు కోదమ సింహాలై తూర్పు పాకిస్తాన్ ప్రజల కాంక్ష అంకాంక్ష చేయూత నిచ్చి రణం చేసి పా కి స్థాన్ ను లొంగది సుకున్న సుధీనం శత్రువు ను ముచ్చెమటలు పట్టిచ్చి బాంగ్లాదేశ్ అనే రాజ్య ఆవిర్భావం కు ఉథం అయ్యి ప్రపంచ చరితలో ఒక విజయ దరహాసం ఓ సైనిక నీకు వందనం జై జై భారత సైనిక నీకు వందనం కుయుక్తుల పాకిస్తాన్ ఎప్పుడు వద్దు మా జోలికి ఒక్కొక్క సైనికుడు ఒక సింహంగా లాంఘించి దుముకుతాడు పంజా విసిరి పారద్రోలుతాడు కళలో కూడా కాదు ఈ దేశం పై ఆధిపత్యం ఇంటిపోరు మరచి పక్కవాడిగురించి ఆలోచించకుండా నిజమైన నేస్తంగా ఉండు లేదంటే పరిపోవడానికి రెడీ గా ఉండు భారత్ మాత కి జై ఓ సైనిక ఈ దేశం మరచి పోదు

**ఈ విజయాన్ని ఉమశేషారావు వైద్య9440408080**

## నేటినుండి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**పరకాల/గీసుకొండ డిసెంబర్ 15 తెలంగాణపత్రిక**



గీసుకొండ మండలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రేపటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈరోజు తిరుమంజన (దేవాలయ శుద్ధి)కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి మాట్లాడుతూ రేపటి నుంచి ప్రారంభమై నెల రోజులపాటు గోత్రనామాలతో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్ చారి,రాజు చారి, కమిటీ అధ్యక్షులు బొమ్మినేని నారాయణరెడ్డి, కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కంచుకోటలో వికసించిన కమలం

**-అంచనాలకు దీటుగా కమలం విజయం**

**-ఒకటి, ఐదు వార్డులలో కమలం హవా**

**అనంతగిరి: డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక)**



కాంగ్రెస్ కంచుకోటగా చెప్పుకునే అనంతగిరి మండల కేంద్రంలో వికసించిన కమలం బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ ఆధ్వర్యంలో అనంతగిరి మండల కేంద్రంలో రెండు వార్డులను కైవసం చేసుకున్న బిజెపి పార్టీ. ఒకటో వార్డు కొమేరా మౌనిక శ్రీకాంత్, ఐదో వార్డు కతిమాల వెంకన్న లు విజయం సాధించారు. 5 వ వార్డులో భారీ మెజార్టీ రావడంతో ప్రత్యర్థులు ఆశ్చర్యానికి గురైనారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం లో బిజెపి బలపడుతుంది అనటానికి ఇదే నిదర్శనమని గుర్తు చేశారు రాబోయే రోజులలో బిజెపి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసి పార్టీ అభివృద్ధికి సహాయపడతానని తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**కోదాడ : డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)**



పర్యా వరణ శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్మీ ఆఫ్ క్రైస్ట్ కోదాడ సంస్థ వారి సారథ్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. సంస్థ వ్యవస్థాపకులు డైరెక్టర్స్ బచ్చలకూరి స్టీఫెన్ పాల్, శైలు పాల్ పాల్గొని మాట్లాడినారు, పేద విద్యార్థుల సహాయార్థం విద్యాభివృద్ధి కోసం తమ సంస్థ ఆధ్వర్యంలో సహాయం అందించినట్లు తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదువుకొని, భవిష్యత్తులో పది మందికి సహాయపడేటట్లు లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. వీర బ్రహ్మచారి, ఎస్ కె. కాజా మియా, కరుణ, చిన్నప్ప, బడుగుల సైదులు, సునీల్ కుమార్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాదేవపురం కాలనీ భూ సమస్య పరిష్కారానికి కలెక్టర్‌కు వినతిపత్రం

**-జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్య వివరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సర్వే నంబర్లు 329/2 నుంచి 329/10 వరకు ఉన్న సుమారు 130 ఎకరాల పట్టాభూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ ప్లాట్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి వినతిపత్రం అందజేశారు. ఈ భూమిని 1975లో శాలివాహన బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మహాదేవపురం కాలనీ లేఔట్‌గా అభివృద్ధి చేసి అప్పటి గ్రామ పంచాయతీ తీర్మానంతో ఆమోదం పొందినట్లు కాలనీవాసులు పేర్కొన్నారని, 1967 సంవత్సరం నుంచి రేవెన్యూ అధికారులు జారీ చేసిన పహాని కాపీలు సహా సంబంధిత రేవెన్యూ పత్రాల ఆధారంగా హైకోర్టును ఆశ్రయించగా, మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ యజమానుల పక్షాన న్యాయస్థానం తీర్పునిచ్చి రిజిస్ట్రేషన్లు, పర్మిషన్లకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి ప్లాట్ యజమాని వ్యక్తిగతంగా రిజిస్ట్రేషన్ లేదా ఇంటి పర్మిషన్ కోసం కోర్టును ఆశ్రయించాల్సి రావడం వల్ల అధిక వ్యయంతో పాటు అనవసర ఆలస్యం జరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను తెలియజేస్తూ మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు షాపూర్ నగర్‌లో కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కూన శ్రీశైలం గౌడ్, కాలనీవాసులతో కలిసి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి వినతిపత్రం అందజేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో పరిశీలన చేపట్టి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, ప్రసాద్ దుగ్గాల, రామచంద్రారెడ్డి, రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, మహాదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ప్లాట్ యజమానులు, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

**- కాంగ్రెస్ మోసాలే వారిని పతనం చేస్తాయి!**

**- బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాపని రూపదేవి రవీందర్ , వార్డు సభ్యులను గెలిపించాలి**

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**ఆత్మకూరు: డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):**





రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాపని రూపాదేవి రవీందర్ ను ,వార్డు సభ్యులను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని,వారి మోసాలే ఆ పార్టీని పతనం చేస్తాయన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్,వార్డు సభ్యుల గెలిపించాలని కోరారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ఆ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయకంటే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆపేస్తామని ప్రజలను బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఓట్లకోసం,ఓటమి భయంతోనే ఇంత నీచమైన చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు ఇలాంటి సంఘటనలకు తావులేదన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పల్లెలను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పల్లెలు ఎలా ఉన్నాయో తేడా గమనించాలన్నారు. కనీసం గ్రామాలలో చెత్త తీసిన వారు లేరన్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్లో డీజిల్ పోసే దిక్కులేదనారు. నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఉండలేని స్థితిలో ఉన్నారు. మళ్ళీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ కి బుద్ధిచప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లతాకుల సంజీవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రేవూరి సుధాకర్ రెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి, కానుగంటి సంపత్ కుమార్, రేవూరి సంపత్ రెడ్డి, భాషా పోయిన సాగర్, నత్తి సుధాకర్, పెరుమాండ్ల బిక్షపతి, ఎండి అంకుష్ మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులకు ఘన సన్మానం

**కొడిమ్యాల డిసెంబర్ 15. తెలంగాణ పత్రిక.**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం హిమ్మత్రావుపేట గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఎన్నికైన నూతన సర్పంచులు, ఉపసర్పంచులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిమ్మత్రావుపేట గ్రామానికి చెందిన మల్యాల అనసూర్య, తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన ల్యాగల రాజేశం, నరసింహపల్లి గ్రామానికి చెందిన ఉక్కురి అర్చన, శనివారం పేట గ్రామానికి చెందిన గోలి ఐలయ్య, శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కోరండ్ల స్వప్న, అలాగే ఏకగ్రీవంగా ఎన్నికైన చింతలపల్లి గ్రామానికి చెందిన ఎలకపల్లి సుమలతను శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా హిమ్మత్రావుపేట, నరసింహులపల్లి, చెప్యాల గ్రామాలకు చెందిన ఉపసర్పంచులుగా ఎన్నికైన పునుగోటి కృష్ణారావు, జిల్లెల నరేష్, జిడిగె సాయిలకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ జెడ్పీటీసీ దంపతులు మునుగోటి ప్రశాంతి-కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులకు స్వీట్లు తినిపించి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు బండపెల్లి అంజన్ కుమార్, దుబ్బాక శ్రీనివాస్, ఆకునూరి మల్లయ్య, ఏగుర్ల తిరుపతి, మల్యాల మహిపాల్, డేవిడ్ సోలమాన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో ఎన్నికైన గ్రామ సర్పంచ్ అభ్యర్థుల వివరాలు

**గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల్లో భాగంగా దుగ్గొండి మండలంలోని, గ్రామపంచాయతీ ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి**

**కాంగ్రెస్ = 20 బీఆర్ఎస్ = 12 ఏక గ్రీవం = 01**

**స్వతంత్ర = 01 మొత్తం గ్రామాలు = 34**

**నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 15 తెలంగాణపత్రిక**

దుగ్గొండి(మం) శివాజీ నగర్ లో సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి సుకిన నాగరాజు విజయం.

దుగ్గొండి(మం) బిక్కాజి పల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి బండారి రమేష్ విజయం.

దుగ్గొండి(మం) మల్లంపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి బూర రాధికహేమాచందర్ విజయం.

దుగ్గొండి(మం) గుడిమహేశ్వరం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కూరతోట పద్మసురేష్ విజయం.

దుగ్గొండి(మం) గోపాలపురం గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి కటుకూరి కోమల విజయం.

దుగ్గొండి(మం) చంద్రయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెల్లి లతవీరేశం విజయం.

దుగ్గొండి(మం) మదిర గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి పరుపాటి పద్మా రఘుపతి రెడ్డి విజయం.

దుగ్గొండి(మం) బొబ్బరోనిపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి సంకేశు కమలాకర్ విజయం.

దుగ్గొండి(మం) పీజీతండా గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి లావుడ్య చంద్రశేఖర్ విజయం.

దుగ్గొండి(మం) గిర్నిబావి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పెల్లి వెంకటేశ్వర్లు విజయం.

దుగ్గొండి(మం) మైసంపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి వేముల ఇంద్రదేవ్ విజయం.

దుగ్గొండి(మం) నారాయణ తండా గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్(ఏకగ్రీవం) అభ్యర్థి అజ్మీర నిర్మల విజయం.

దుగ్గొండి(మం) బంధంపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి పల్లం శ్రావణ్ కుమార్ విజయం.

దుగ్గొండి(మం) స్వామిరావుపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి తప్పెట్ల చిరంజీవి విజయం.

దుగ్గొండి(మం) కేశవపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి బాదరగాని రమ విజయం.

దుగ్గొండి(మం) మర్రిపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి డ్యాగం సుజాత సుధాకర్ విజయం.

దుగ్గొండి మేజర్ గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి కామిశెట్టి ప్రశాంత్ విజయం.

దుగ్గొండి(మం) మందపల్లి గ్రామ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి మారెడుగొండ శ్రీమాత విజయం.

దుగ్గొండి(మం) రేఖంపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కొలుగూరి సుజాత విజయం.

దుగ్గొండి(మం) లక్ష్మిపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కన్నం అహల్య చిరంజీవి విజయం.

దుగ్గొండి(మం) ముద్దునూరు గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పసుల సునంద సదానందం విజయం.

దుగ్గొండి(మం) అడవిరంగాపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి బుర్రి రాంబాబు విజయం.

దుగ్గొండి(మం) చాపలబండ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి అల్లాటి ప్రభు విజయం.

దుగ్గొండి(మం) చలపర్తి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కోటగిరి భాస్కర్ విజయం.

దుగ్గొండి(మం) వెంకటాపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు విజయం.



దుగ్గొండి(మం) నాచినపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి పెండ్యాల రాజు విజయం.

దుగ్గొండి(మం) గుడ్డేలుగులపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి జంగిలి రాజు విజయం.

దుగ్గొండి(మం) తొగర్రాయి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి రాస రమచేరాలు విజయం.

దుగ్గొండి(మం) దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తరేణి భాగ్యలక్ష్మి విజయం.

దుగ్గొండి(మం) తిమ్మంపేట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ మద్దతు అభ్యర్థి(సీపీఐ(ఎంఎల్) మోడెం శ్రీలత మల్లేషం విజయం.

దుగ్గొండి(మం) రాజ్యతండ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి తిరుపతి విజయం.

దుగ్గొండి(మం) పోనకల్ గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి బొమ్మగాని వెంకటేశ్వర్లు విజయం.

దుగ్గొండి(మం) రేబల్లె గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి జర్పుల ఓరుగంటి భాస్కర్ విజయం.

దుగ్గొండి(మం) మహ్మదాపురం గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ అభ్యర్థి ఆడెపు రాజు విజయం.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్15 తెలంగాణ పత్రిక :

3వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. సోమవారం వెంకటాపురం, వాజేడు, ఎంపీడీవో కార్యాలయాల్లో, కన్నాయిగూడెం రైతు వేదికలో వేరు వేరుగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ ఎన్నికల విధులు నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు. అధికారుల ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, పోలింగ్ డే రోజున ఎలాంటి లోపాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని , అధికారులు విధులకు గైహాజరైతే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం ఓటింగ్



మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ బ్యాలెట్ పేపర్స్ క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్ పూర్తయిన వెంటనే సిబ్బంది జాగ్రత్తగా సీల్ వేసి సామాగ్రిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో సిగ్నల్ అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్నామని, సిగ్నల్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ ద్వారా మైక్రో అబ్జర్వర్ పరిశీలనలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి



ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామాభివృద్ధి కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాజేడు మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు ఎంపీడీవోలు, ఎంపీఓలు, జోనల్ ఆఫీసర్స్, ఆర్వోలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్15 తెలంగాణ పత్రిక :

జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడవ విడతలో ఎన్నికలు జరుగనున్న కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి. ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు.



ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

# సంగారెడ్డి మిషన్ భగీరథ కార్యాలయం ముందు ధర్నా

సంగారెడ్డి డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....

సంగారెడ్డి లోని ఆదిత్య నగర్ కాలనీవాసులు సోమవారం మంచినీటి సమస్యపై మిషన్ భగీరథ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పది రోజులుగా నీటి సరఫరా సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ అధ్యక్షులు తెలిపారు. మిషన్ భగీరథ మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయ లోపం వల్లే ఈ సమస్య తలెత్తిందని




ఆందోళన కారులు ఆరోపించారు. అధికారులు స్పందించి మంచినీటి సమస్య పై చర్య తీసుకోవాలని వారు నిరసన తెలిపారు. అధికారులు వెంటనే స్పందించాలని లేకపోతే ఇదివరకే పది రోజుల నుంచి మంచినీరు రావడంలేదని చాలా ఇబ్బంది అవుతుందని సమస్య మొత్తం వారికి వివరించారు. వారు సానుకూలంగా స్పందించి మిషన్ భగీరథ పైపులు కలిపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని వారు తెలపడం జరిగినది.

# ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు

**-బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి**

**-నూతన సర్పంచులను ఇబ్బంది పెడితే సహించమని హెచ్చరిక**

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక)

నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచ్లకు సిరిసిల్ల తెలంగాణ భవన్లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కొత్తగా గెలిచిన అభ్యర్థులను ఈ సందర్భంగా అభినందిస్తూ వారికి భవిష్యత్ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. పాలకపక్ష పార్టీ బెదిరింపులకు ప్రస్తుత ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు భయపడేది లేదని వారికి పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సస్పెండ్ చేస్తాం ఇబ్బంది పెడతాం అని అటు అధికారులు ఎటు పాలక పక్ష నేతలు బెదిరింపులకు గురైతే ఒక్క క్షణం కూడా ఆలస్యం



చేయకుండా పార్టీని సంప్రదించాలని సూచించారు. ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, అరగంటలో పార్టీ యంత్రాంగం సర్పంచులకు తోడుగా నిలుస్తుందని, కోర్టు ద్వారా హక్కుల కోసం కొట్లాడుదామని కేటీఆర్ వెల్లడించారు. కేవలం రెండేళ్ల పాలన వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిన విషయాన్ని పేర్కొంటూ రైతుబంధు, రుణమాఫీ, పింఛన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో టిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడం దీనికి నిదర్శనం అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నా ప్ వంటి ఘటనలను పేర్కొంటూ కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన చెందారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా చూడొద్దని గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా గ్రామాల రూపు రేఖలు మార్చామని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి లకు పంచాయతీరాజ్ చట్టం విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ స్థానాల్లో పాలనలో గ్రామాల అభివృద్ధిలో తెలంగాణ రికార్డ్ స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30శాతం కైవసం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు జిల్లా అధ్యక్షులు బి ర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా మారిన ఓటర్ల జాబితా

**-చనిపోయిన వారి పేర్లు కూడా తాజా ఓటర్ జాబితాలు ప్రత్యక్షం.**

ఎలిగేడు, డిసెంబర్15, (తెలంగాణ పత్రిక) -

ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామంలో ఓటర్ల జాబితా తప్పులు తడకగా మారిందని, గ్రామంలో మొత్తం 10 వార్డులు ఉండగా 1922 ఓట్లతో అధికారులు ఓటర్ జాబితా విడుదల చేశారు. ఓటర్ జాబితాలో ఏకంగా 70 కి పైగా తప్పులు దొరికినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. మరణించిన అనేక మంది పేర్లు జాబితాలో ఉండగా ఒక్కో ఓటరు పేరు




అనేకసార్లు నమోదయిందని కొంతమంది తండ్రి పేరు, చిరునామాలు తప్పుగా వచ్చినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన కెక్కర్ల సదయ్య, సంపంగి చినరాజ్యం మరణించిన తాజాగా గ్రామపంచాయతీ ఓటర్ జాబితాలో వారి పేర్లు నమోదు అయినట్లు తెలిపారు పోటీ చేసే అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

## సంగారెడ్డిలో 17వ తేదీన జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక



సంగారెడ్డి డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి లోని ఎమ్మెస్ క్రికెట్ అకాడమీలో జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక ఈనెల 17న జరగలేదని ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఒరిజినల్ ఆధార్ కార్డు క్రికెట్ కిట్లతో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని సూచించారు. ఎంపికైన వారు కాకా వెంకటస్వామి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే టోర్నమెంట్లో పాల్గొనవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు. హాజరు కావాలనుకునే వారందరూ తప్పకుండా ఆధార్ కార్డుతో 17వ తారీఖు నాడు తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు.

## బీక్యా తండా సర్పంచ్ గా బానోతు ఝాన్సీ బాలాజీ 357 ఓట్లతో ఘన విజయం



కోదాడ : డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని బీక్యా తండా గ్రామానికి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బానోత్ ఝాన్సీ బాలాజీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వాంకుడోతు లక్ష్మీ పై 357 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

## భూదేవి హిల్స్ సమస్యలు పరిష్కరించండి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15:

జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి భూదేవి హిల్స్ ఏ బ్లాక్ వద్ద గల భూగర్భ డ్రైనేజ్ సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జగద్గిరిగుట్ట డివిజన్ తో పాటు అన్నీ ప్రాంతాలలో గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు త్రివేణి, సంక్షేమ సంఘం సభ్యులు అరుణ్ రెడ్డి, కనకరాజు, ఆస్మా, మహేశ్వరి, అక్బర్, అనిత, అనుమమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఎన్నికలు సజావుగా సాగేందుకు విస్తృత ఏర్పాట్లు

**- ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి**

ఆత్మకూర్ డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):

గ్రామపంచాయతీ మూడవ విడత సాధారణ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఆత్మకూరు మండలంలో ఆయా స్థాయి అధికారులను విధి నిర్వహణలో పాల్గొంటున్నట్లు ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో మండల ప్రత్యేక అధికారి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి, 16 మంది రిటర్నింగ్ అధికారులు నలుగురు జోనల్ అధికారులు నలుగురు రూట్ ఆఫీసర్లు నలుగురు మైక్రో అబ్జర్వర్లు 182 మంది పోలింగ్ అధికారులు 254 మంది సహాయక పోలింగ్ అధికారులు తో పాటు ఎన్నికల నిర్వహణకు 12 బస్సులను వినియోగించనున్నట్లు, ఎంపీడీవో తెలిపారు.

## సునీత రెడ్డి గన్మెన్లు కాంగ్రెస్ కార్యకర్తలను నెట్టివేయడం వల్లే గొడవ : గొండ అనిత, కాంగ్రెస్ అభ్యర్థి.

**-గొడవకు కారణం ఎమ్మెల్యే అనుచరులే.**

తెలంగాణ పత్రిక/కొల్చారం



తేరంగంపేటలో ఉద్రిక్తత కు కారణం ఎమ్మెల్యే అనుచెరులే అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రంగంపేట సర్పంచ్ అభ్యర్థి గొండ అనిత, మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ లు అన్నారు. గ్రామపంచాయతీ ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆటపాటలతో పక్కన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా సునీత రెడ్డి కాన్వాయ్ వెళ్లేందుకు పక్కన రోడ్డు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే అనుచరులు, ఎమ్మెల్యే గన్మెన్ లు, లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మహిళలను నెట్టివేయడంతో గొడవ జరిగింది అన్నారు. గొడవకు ఎమ్మెల్యే గన్మెన్లు ఆమె అనుచరులే కారణమని వారు ఆరోపించారు.

## జంగంపేట రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక

నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ.. ప్రజలలో దైవభక్తి పెంపొందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై..ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నన్ను నమ్మి ఓటు వేశారు

**-అభివృద్ధి ఏంటో చూపిస్తా.**

**- పెద్దాపూర్ ఇండిపెండెంట్ సర్పంచ్ రంగని మనిషా బాలరాజు గౌడ్.**



సదాశివపేట, డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక )

పంచాయతీ ఎన్నికల్లో పెద్దాపూర్ సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి రంగన్ని మనిషా బాలరాజు గౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా పెద్దాపూర్ సర్పంచ్ రంగని మనిషా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ నాకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. నన్ను నమ్మి ఓటు వేసినందుకు అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. పెద్దాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి దిశ వైపు తీసుకెళ్తానన్నారు. గెలుపొందిన సర్పంచ్ కు గ్రామస్తులు గ్రామ పెద్దలు సాల్వ్ వేసి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందీప్, వార్డ్ మెంబర్లు రాజు, శ్రీను, అనసూయ, కళావతి, సత్యనారాయణ, హైమద్, శ్రీకాంత్ గ్రామ పెద్దలు, మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గెలుపుతోనే నాగయ్యపల్లి గ్రామం అభివృద్ధి

**- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం**

**- డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి**

ఆత్మకూర్: డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాల క్రాంతి ని నాగయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ గా గెలిపించుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గ్రామ ప్రజలకు భరోసానిచ్చాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుండాల క్రాంతి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేసి గ్రామ ప్రజలతో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలలో కేవలం టిఆర్ఎస్ నాయకులు మాత్రమే ప్రభుత్వ పథకాలను మింగారని ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పావుల వడ్డీ రుణాలు అనేక సంక్షేమ పథకాలను పార్టీలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇకమీదట కూడా నాగయ్యపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాల క్రాంతిని గెలిపిస్తే పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,వాడవాడనా సిసి రోడ్లు,గ్రామంలోనే రేషన్ బియ్యం ఇచ్చే విధంగా ఏర్పాటు, మినరల్ వాటర్ ప్లాంట్, బొడ్డు చింతలపల్లి నుండి నాగయ్యపల్లె వరకు డాంబర్ రోడ్డు,బస్సు గ్రామానికి వచ్చే విధంగా ఏర్పాటు తో పాటు అనేక సంక్షేమ పథకాలను నాగయ్యపల్లి గ్రామానికి తీసుకువచ్చి అన్ని విధాలుగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# శరవేగంగా అభివృద్ధి పనులు

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-మాదారంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక

గడ్డపోతారు మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి పనులకు సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



నియోజకవర్గం లో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ



కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, రాజు గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, డిఈ నరసింహ రాజు, సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు .

## మాస్కూరి వారి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట,డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణం, ఇశ్రీతాబాద్ గ్రామంలోని బృందావన్ ఫామ్ హౌస్ నందు నిర్వహించిన శ్రీమతి. శ్రీ మాస్కూరి అంజలి - నాగేష్ ల 25 వసంతాల వివాహజీవితం పూర్తిచేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను పులిమామిడి మమత, మనోజ్ సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముందుగా ఇరువురి దంపతులకు హల్దీ ఫంక్షన్ ను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బంధువులందరూ కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా హల్దీ పూసుకొని నృత్యాలను చేయడం జరిగింది.



తదుపరి అందరూకలిసి దంపతులిద్దరికీ మంగళ స్నానాలను జరిపించారు. పూలవర్షాన్ని కురిపిస్తూ, డీజేడాన్సలతో అలరించారు. తదుపరి మహేశ్వర్ పురోహితుల సమక్షంలో దంపతులలిద్దరికి గణపతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి మళ్ళీ వివాహం జరిపించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని శాలువాతో సన్మానించి వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు ఎల్లవేళలా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో మీ జీవితం కొనసాగాలని వారు ఇట్టి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రంలో వారి బంధువులు ఎం. శ్రీనివాస్ రావ్, పెంటయ్య, కృష్ణ, నగేష్, రేణుక, రాజేశ్వరి, వాణి, వెంకట్ లక్ష్మి, సాయి, జయంత్ రాజ్, మాధవి, ప్రవీణ్ కుమార్, మహేశ్వరి, సోను, మరియు పి. ఎం. ఆర్. యువసేన నాయకులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుతో చిలికేశ్వర శంకర్ గెలుపు ఖాయం

**-ప్రచారంలో పోటెత్తిన జనం**

**-చిలికేశ్వర శంకర్ కు భారీగా జనం మద్దతు**

**-ప్రచారంలో ఇంటికొక వీర మహిళలు**

**-భారీ మెజార్టీతో గెలుపు ఖాయం అంటున్న యువకులు**

డిసెంబర్ 15, (తెలంగాణ పత్రిక )

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రయన్ పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిలికేశ్వరం శంకర్ కు ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో ప్రజలు భారీ మద్దతు ఇవ్వడం జరిగింది. చిలికేశ్వర శంకర్ గెలుపు ఖాయం అంటున్న గ్రామ ప్రజలు, సోమవారం రోజున వీర మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు చిలికేశ్వరం శంకర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కొక్క ఇంటి నుంచి వీర మహిళలు మద్దతు ఇస్తూ, ఆశీర్వదించి ప్రచారంలో పాల్గొని కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.చిలికేశ్వరం శంకర్ లాంటి వ్యక్తులు యువకులు రాజకీయాల్లోకి రావాలి ప్రజల, గ్రామ సమస్యలను పరిష్కరించాలి . చిలికేశ్వరం శంకర్ తోనే సాధ్యమవుతుంది. ఎప్పుడు గ్రామంలోనే ఉండి ప్రజలతో కలిసి మెలిసి ఉండే నాయకుడు మంచి మనసు గల యువకుడు సర్పంచిగా చంద్రాయన్ పల్లె గ్రామానికి అవసరం అది చిలీకేశ్వరం శంకర్ తోనే సాధ్యం అని వీర మహిళలు అన్నారు. చిలీకేశ్వరం శంకర్ గెలుపులో మేం కూడా భాగస్వామం కావాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొని వీర మహిళలు అన్నారు. చిలికేశ్వర శంకర్ మాట్లాడుతూ ప్రజల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు నుంచి మంచి స్పందన వస్తుంది. ప్రజలు చూపిస్తున్న ప్రేమను మర్చిపోలేను, చాలా పెద్ద ఎత్తున మద్దతు



ఇవ్వడం ఇవ్వడంతో పాటు వారి ఆశీర్వాదాలు కూడా నాకు అందిస్తున్నారు వారికి చంద్రాయన్ పల్లె గ్రామానికి ఎప్పుడు రుణపడి ఉంటా అలాగే ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటా గ్రామపంచాల్సిన అవసరం పరిష్కారం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న వారికి కొడుకు లాగా ఊర్లోనే ఉండిగా ఉంటానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి పరిపాలన అందించడంతో పాటు సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, ఎంతోమందికి రెండు లక్షల రుణమాఫీ , చెప్పుకుంటూ పోతే ఎన్నో అద్భుతమైన పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరంలోనే ముఖ్యమంత్రి ప్రజలకు అద్భుతమైన పథకాలు తో పాటు ఎన్నో ఏళ్ల నుంచి చంద్రయన్ పల్లి గ్రామానికి బీటీ రోడ్డు ఎప్పుడు వేస్తారా అని చూసిన రోజులు ఎన్నో ఉన్నాయి. అది కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వచ్చిన ఒక సంవత్సరంలోనే రోడ్డు పనులు మొదలవడం జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గ్రామ అభివృద్ధికి చేసుకుందామని ప్రజలను ఆయన కోరారు. అలాగే ఎన్నో కుటుంబాలు ఎంతో మంది రైతులు బతికే



గోకారం చెరువును పడగొట్టి రిజర్వాయర్ చేస్తానని మాయమాటలు చెప్పి పాత ఆయకట్టను తొలగించి దాదాపు 8 సంవత్సరాలుగా చెరువులు నీరు లేక నీలమట్టం చేసిన ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ ఆయకట్టను రిజర్వాయర్ను మొదలుపెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థిని చంద్రాయన పల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలిపించుకుంటే రిజర్వాయర్ పనులు తొందరగా మొదలవుతాయని ఆయన అన్నారు. ప్రజలు అధికారంలో ఉన్న పార్టీకే పట్టం కడుతుండడంతో చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి అభ్యర్థిగా నియమించిన గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు బాధగొని సాంబయ్య గౌడ్, సందడి సీతారాం రెడ్డి, సందడి అల్వాల్ రెడ్డి, పర్వతాలు, వీరయ్య గౌడ్ మరియు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిలికేశ్వర శంకరకు కొంగరి శివశంకర్, సందడి శోభన్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, చరణ్ గౌడ్, బాలేశ్వర్ గౌడ్ మదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచులను వేధిస్తే ఊరుకోం.. ప్రతి జిల్లాలో 'లీగల్ సెల్' ఏర్పాటు

**-కొత్త సర్పంచ్ లతో కేటీఆర్ కీలక సమావేశం**
**-సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ ప్రెస్ మీట్**

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 15, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన బిఆర్ఎస్ గెలుపొందిన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక న్యాయ విభాగాన్ని లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, విజేతలను అభినందిస్తూ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

## సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు: కేటీఆర్ భరోసా

సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది," అని ఆయన స్పష్టం చేశారు. కోర్టు ద్వారా తమ హక్కుల కోసం పోరాడదామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు



రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా ప్రజలు, బిఆర్ఎస్ నేతలు నిలబడ్డారని, అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న తమ పార్టీని గెలిపించారని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి, వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. పదవి ముఖ్యం కాదు.. పనే ముఖ్యం. సర్పంచులు పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామం చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిన విషయాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. శిక్షణా తరగతులు త్వరలో. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రికార్డు అభివృద్ధి. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకోవడం కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు. తాగునీటి సరఫరా, పరిశుభ్రత నిర్వహణ, పచ్చదనం వంటి అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

# జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్‌పై పటాన్‌చెరు బీఆర్ఎస్ నేతల వినతి

**-జోనల్ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్‌లతో సమావేశం**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు నియోజకవర్గంలో జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల ఏర్పడుతున్న ప్రజా సమస్యలపై పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి గారు, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ గారిని జోనల్ కార్యాలయంలో కలసి వివరించారు. అనంతరం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్‌లో చీఫ్ సిటీ ప్లానర్ – జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ కమిటీ సభ్యుడు శ్రీ శ్రీనివాస్ గారిని కలిసి సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ గెజిట్ నోటిఫికేషన్ వల్ల పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏర్పడిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా విద్యుత్‌నగర్ కాలనీని రెండు డివిజన్లుగా విభజించడం వల్ల కలిగే ఇబ్బందులు, వెలిమల గ్రామాన్ని తెల్లాపూర్



డివిజన్‌లో చేర్చాల్సిన అవసరం, బొల్లారం ప్రాంతాన్ని శేరిలింగంపల్లి జోన్‌లోనే కొనసాగించాలి అనే అంశాలను వివరించారు. అలాగే అమీన్‌పూర్‌ను నాలుగు డివిజన్లుగా పునర్విభజించాలి, తెల్లాపూర్–ముత్తంగి ప్రాంతాలను జనాభా ప్రాతిపదికన నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేయాలి, పాత ఎంఐజీ– 1800 హౌసింగ్ కాలనీని నల్లగండ్ల డివిజన్‌లో చేర్చాలి, జేపీ కాలనీ అనే కొత్త డివిజన్ పేరును పటాన్‌చెరు డివిజన్‌కు అనుసంధానించి పునర్నామకరణ చేయాలి అనే డిమాండ్లను కూడా ప్రతిపాదించారు. ప్రజలకు సులభమైన పరిపాలన, వేగవంతమైన ఫిర్యాదు పరిష్కారం, సమర్థవంతమైన సేవల కోసం ప్రత్యేక పటాన్‌చెరు జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని



కూడా ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రతినిధిత్వంపై స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ గారు మరియు చీఫ్ సిటీ ప్లానర్ – డీలిమిటేషన్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ గారు, ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ వైస్ మునిసిపల్ చైర్మన్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు, అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్లు, అలాగే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

**-కాంగ్రెస్ అభ్యర్థి బొమ్మకంటి కల్పన ఘన విజయం**

మాడ్గులపల్లి /నల్గొండ/డిసెంబర్ 15:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామంలో కాంగ్రెస్, సిపిఎం బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థి బొమ్మకంటి కల్పన గ్రామ ప్రజలు అంత ఏకమై 312ఓట్ల మెజారిటీతో ఐదు వార్డులు గెలిపించడం జరిగినది. అనంతరం ఆమె మాట్లాడుతూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయొక్క గెలుపు సహకరించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరు కలిసి ఓటేస్తేనే నేను గెలవడం జరిగినది. కాబట్టి ఊరికి ప్రజలకి ఎలాంటి సాయం చేయడనికి అయినా



సిదాం ఈ టైంలో నైనా వారికి అందుబాటులో ఉంటానని అన్నారు. ఒక బాధ్యత అంటూ నాకు ఈ పదవి దక్కినందుకు ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ఊరందరు సంబరాలు చేసుకున్న నేను మాత్రం ఊరు కోసం పాటుపడి చెప్పినటువంటి



మేనిఫెస్టో ప్రకారం పనులను ప్రారంభం చేస్తానని అందరం ముందు ప్రకటించడం జరిగినది. కాబట్టి ఊరును అభివృద్ధి చేయడమే నా యొక్క లక్ష్యమని ఆమె అన్నారు.

# కృషినగర్ కాలనీవాసులు పలు సమస్యలపై కార్పొరేటకు వినతి

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 15.

మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీ వాసులు కాలనీలో గల పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. దీనిపై గౌరవ కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ. మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీ వాసులు తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్వయంగా కాలనీలో పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,పీఏసీ



చైర్మెన్ శ్రీ ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలి పోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తిచేస్తామని, మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు, కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు, మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటు లో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో కృషి నగర్ కాలనీ అధ్యక్షులు పద్మనాభన్, ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, సెక్రటరీ వంశీకృష్ణ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, ఆశ్వంత్ కుమార్,ప్రసాద్, మహేశ్వర్, సింగరావు, రాజు, జయ కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల గిరి సర్పంచ్ గా చేరుపల్లి మమత గెలుపు ఖాయం

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

పాలకుర్తి మండల పరిధిలోని తిరుమల గిరి సర్పంచ్ గా మమత ను భారీ మెజారిటీ తో గెలిపించాలని అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం అని ఆయన అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు నేతలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు. కేసీఆర్ నేతృత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి గురించి గ్రామస్తులకు వివరించి చైతన్యపరచాలని కోరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం మనదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి డిలిమిటేషన్లో అభ్యర్థన కోరుతూ మేయర్ కి కమిషనర్ కి వినతి పత్రం





శేర్లింగంపల్లి నియోజక వర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 15

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన జిహెచ్ఎంసీ కాంగ్రెస్ కార్పొరేటర్ల ముఖ్య సమావేశంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ , ఖైరతాబాద్ శాసనసభ్యులు శ్రీ దానం నాగేందర్ , రాజేంద్రనగర్ శాసనసభ్యులు శ్రీ ప్రకాష్ గౌడ్ , డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ తదితర కార్పొరేటర్లతో కలిసి సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . జిహెచ్ఎంసీ డీలిమిటేషన్ లో భాగంగా అభ్యర్థన కోరుతూ. మేయర్ కి, జిహెచ్ఎంసీ కమీషనర్ కర్ణన్ కి వినతిపత్రం అందజేశారు. మేయర్ శానుకూలంగా స్పందిస్తూ భవిష్యత్తు కార్యాచరణపై, విధివిధానాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# వేములకొండ గ్రామపంచాయతీ కో ఆప్షన్ నెంబరు గా షేక్ ఇబ్రహీం ఎన్నిక

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబరు 14.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామపంచాయతీ కో ఆప్షన్ నెంబర్ గా షేక్ ఇబ్రహీం ను గ్రామపంచాయతీ పాలకవర్గం ఎన్నుకున్నారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు ఇబ్రహీం కృతజ్ఞతలు తెలిపినారు.

## ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు జిల్లా ఎస్పీ



సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 15, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ మద్యం పై నిఘా ఉంచి 98 కేసులలో 1525 లీటర్ల మద్యం సిజ్.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కఠినంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 11కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే అక్రమ మద్యం విక్రయం,రవాణాపై నిఘా ఉంచి ఆకస్మిక దాడులు నిర్వహించి 98 కేసుల్లో 1525 లీటర్ల అక్రమ మద్యంను సీజ్, రూ. 23,28,500/- నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సందర్భం గా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నవారు,గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని 224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల ప్రవర్తన నియమా వళిని ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తూ స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## హరూన్ రషీద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుక

- ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకుడు మాద్రి ప్రిథ్వీరాజ్





పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన హరూన్ రషీద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ – సీజన్ 5 ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. KBN యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకకు బీఆర్ఎస్ నాయకుడు, MDR ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి ప్రిథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ విజేతగా నిలిచిన జట్లకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడంతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను సరైన దిశలో నడిపిం చేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో నిరంజన్ 11 జట్టు విజేతగా నిలవగా, జాక్ డానియల్స్ జట్టు రన్నర్‌గా నిలిచింది.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్ - మృత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం



ఇల్లంతకుంట డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట గ్రామానికి చెందిన కొండికొప్పుల బాబు అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి గ్రామ సర్పంచ్ మామిడి రాజు తక్షణ సాయంగా రూ.10,000 నగదును అందజేశారు. బాబు మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో ఉండగా, సర్పంచ్ రాజు వారి నివాసానికి వెళ్లి ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా బాబు కుటుంబ సభ్యులు సర్పంచ్ మామిడి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామం లో ఎవరికైనా మృతి సంభవిస్తే దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందిస్తానని ఇచ్చిన మాటను సర్పంచ్ మామిడి రాజు నిలబెట్టు కున్నారు. గెలుపు అనంతరం తొలి ఘటనగా దహన సంస్కారాల నిమిత్తం 10 వేల విరాళంగా అందజేశారు. ప్రజలకు అండగా నిలుస్తూ మాట నిలబెట్టు కున్న సర్పంచ్‌గా మామిడి రాజు ప్రశంసలు అందుకుంటున్నారు.

# క్రిస్మస్ సందర్భంగా పాస్టర్ల దంపతులకు నూతన వస్త్రాల పంపిణీ

- పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక

క్రిస్మస్ మాసం సందర్భంగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఇమ్మాన్యుయేల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ల దంపతులకు క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రాలను పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పాస్టర్లు మాట్లాడుతూ, మెట్టు కుమార్ యాదవ్ కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటి నుంచి కుల, మత భేదాలు లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తమ సమస్యలను పరిష్కరిస్తున్నారని, ఏ సమయంలోనైనా కలిసే అవకాశాన్ని కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పాస్టర్లకు మరియు వారి సతీమణులకు నూతన వస్త్రాలు అందించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ,





ప్రజలకు దేవుని సత్యమాటలను బోధిస్తూ సమాజాన్ని సత్యమార్గంలో నడిపించే పాస్టర్లను గౌరవించాలనే ఉద్దేశంతో ప్రతి క్రిస్మస్ మాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పటాన్‌చెరులో క్రైస్తవ శ్మశానవాటిక లేకపోవడం వల్ల గతంలో ఎదురైన ఇబ్బందులను గుర్తు చేస్తూ, పాస్టర్ల ఐక్యతతో 5 ఎకరాల క్రైస్తవ స్మశానవాటిక ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పదవిలో ఉన్నా లేకపోయినా తాను అందరినీ సమానంగా చూస్తానని, ఎలాంటి కష్టం వచ్చినా తన ఇంటి తలుపు తట్టవచ్చని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ టౌన్ అధ్యక్షుడు భరత్, ఇమ్మాన్యుయేల్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్, జనరల్ సెక్రెటరీ మన్నే డేనియల్, భాస్కర్ పాస్టర్, క్రైస్తవ స్మశానవాటిక ప్రెసిడెంట్ యాదయ్య జాషువా, ఫాదర్ స్కూల్ ఇన్‌చార్జి సెల్వం, ప్రిన్సిపాల్ జోసెఫ్, జీవన్ పాస్టర్లు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదిగో ప్రింట్ మీడియాకు సరిపోయేలా సవరించిన వార్త

- ఐక్య పోరాటాల సారథి సీఐటీయూ
- రెడ్ ఫ్లాగ్ డే విజయవంతం : సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. రాజయ్య

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక

ఐక్య పోరాటాల సారథిగా, కార్మిక వర్గం సంక్షేమమే ధ్యేయంగా సీఐటీయూ నిరంతరం పోరాడుతోందని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. రాజయ్య అన్నారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని పార్కర్ పరిశ్రమ ఎదుట సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో రెడ్ ఫ్లాగ్ డే విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో సీఐటీయూ అఖిల భారత మహాసభలు జరగనున్నాయని, చివరి రోజు లక్షలాది



మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సభకు కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో కార్మికుల సమస్యలపై అవిశ్రాంతంగా, సమరశీల పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అని రాజయ్య పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మొదలుకొని కార్మికులకు సంబంధించిన ప్రతి సమస్యపై సీఐటీయూ అగ్రభాగాన నిలుస్తోందన్నారు. ముఖ్యంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలు ఉధృతమయ్యాయని, కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని విమర్శించారు. కార్మికులు ఐక్యంగా పోరాడకపోతే దేశంలో స్వాతంత్ర్యానికి ముందు ఉన్న పరిస్థితులు మళ్లీ వస్తాయని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ పోచయ్య, నాయకులు శ్రీనివాస్, రాఘవేంద్ర, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో మూడో విడత పోలింగ్ పటిష్ట బందోస్తు

- ముస్తాబాద్ ఎస్ఐ సీహెచ్ గణేష్

ముస్తాబాద్ డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రంలో పలు గ్రామాలలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ పలు సూచనలు చేశారు. స్థానిక ఎన్నికలు 17 తేదీ న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరగనున్న సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా నిష్ప క్షపాతంగా నిర్వహిం చేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయబడింది. 163 BNSS (144 సెక్షన్) అమల్లో ఉండటంతో ఐదుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని తెలిపారు. 15 తేదీన




సా.5.00 గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయం లో ప్రచారం, సభలు,ర్యాలీలు,లౌడ్‌స్పీకర్లు నిషేధం. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు ఉండరాదు. 200 మీటర్ల పరిధిలో బూత్‌లు అనుమతి లేదు. అనుమతితో ఒక్క బూత్ మాత్రమే ఏర్పాటు చేయాలి. పోలింగ్ స్టేషన్‌లో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం,మద్యం దుకాణాలు 15 తేదీన సా.5.00 నుండి 18 తేదీన ఉ.10.00 వరకు మూసివేయబడతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రం లోకి గుర్తింపు కార్డు మాత్రమే అనుమతి అని ఇతర వస్తువులు నిషేధం,పోలింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు,ఊరేగింపులు నిషేధం కావున ఎన్నికలు శాంతియుతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు.

# అస్తవ్యస్తంగా డివిజన్ల ఏర్పాటు రీకార్డులలో లేని మురికి కాలువలను హద్దులుగా చూపించారు

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 15.

సుప్రీం కోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్ లేకున్నా రోడ్ ఉన్నట్టు హద్దులు చూపించారు. కాలనీలను రెండుగా చీల్చి హద్దులుగా నిర్ణయించారు. బస్తీలన్నీ ఒక డివిజన్‌గా ,కాలనీ లన్నీ ఒక డివిజన్‌గా విడదీశారు. ఒక డివిజన్ కు తక్కువ జనాభా, ఒక డివిజన్‌కు ఎక్కువ జనాభా చూపించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు అధికారులు సహకరిస్తున్నారు. అభ్యంతరం తెలపడానికి కనీసం మాప్ లను కూడా ఇవ్వడం లేదు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్థంగా,ప్రజలకు వ్యతిరేకంగా,





అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అనుకూలంగా అధికారులు మరియు ప్రభుత్వ తీరును నిరసిస్తూ, డివిజన్ల ఏర్పాటును తీవ్రంగా కండిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ తరపున శేరిలింగంపల్లి స్థానిక నాయకులతో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌కి మరియు చందనగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ శేషి రేఖ రెడ్డి ని కలిసి డివిజన్ల ఏర్పాటుకు అభ్యతరం వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్ల రెడ్డి, రోజా, అల్లావుద్దీన్, గౌస్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు ఉద్యమం మల్లేశం పిలుపు

సంగారెడ్డి డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు మల్లేశం పిలుపునిచ్చారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ముందు సంఘం జెండాను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ చట్టాలను ఎత్తివేయాలని ఉద్యమాన్ని భారీ ఎత్తున చేపట్టనున్నట్లు మల్లేశం తెలిపారు. కార్మికులు పనిచేసుకొని జీతాలు తీసుకొని బ్రతుకుతుంటే కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు మంటని ఆయన మండిపడ్డారు. కార్మికుల పైసలు కూడా వారి యొక్క జీవితాల తో చెలగాటం చేయడం కూడా కేంద్ర ప్రభుత్వానికి అలవాటైందని ఎంత దోచుకుంటే అంత మేము కోటీశ్వరులమయితామని కేంద్రంలో ఉన్నటువంటి నాయకులు కూడా అలాంటి ఆలోచనలో ఉన్నారని ఆయన తెలిపారు. కార్మికులను వ్యవసాయదారులను ముంచితే ఏమీ రాదని అలాంటప్పుడు వారికి అనేక రోగాలు అనేక సమస్యలు వచ్చి చనిపోతారని కూడా తెలియజేశారు. ఎనిమిది గంటలు పని చేస్తూ చాలు చాలని జీతాలతో సరిపెట్టుకున్నటువంటి కార్మికులను మరింత దెబ్బతీసే అవకాశం కనిపిస్తుందని అలాంటప్పుడు పెద్ద ఎత్తున సిఐటియు జిల్లా అధ్యక్షుడు మల్లేశం తెలుపు మేరకు సంగారెడ్డిలో ఆయన మాట్లాడారు. నాలుగు లేబర్ చట్టాలను వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమ స్ఫూర్తి కోసం పోరాడడం మా యొక్క ధర్మమని కార్మికులకు న్యాయం చేసే విధంగా మేము పోరాటాన్ని ఆపమని ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రం దిగివచ్చి ఆ యొక్క నాలుగు లేబర్ చట్టాలను తీసివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిలు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**దేవరుప్పుల, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల వైఎస్ఆర్స్విని రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని దేవరుప్పుల, కడవెండి, నీర్మాల గ్రామాలలో ఆమెతోపాటు పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ కలిసి పర్యటించి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాలలో ప్రజలు, మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పులతో, కోలాటాలతో ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వేరువేరుగా జరిగిన సమావేశాలలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే అవి దుర్వినియోగం అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉందని, జిపి లన్ని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటేనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు





చేసిందన్నారు. ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయనప్పటికీ, రానున్న రోజుల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పదేళ్లు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. అభివృద్ధి ఎంత మాత్రం చేయలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రైతుబంధు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు రూ. 500 బోనస్ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని, గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న కార్యాచరణను వివరించారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక సమస్యల పై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. దేవ రుప్పుల మండలంలోని అన్ని గ్రామపంచాయతీలను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ జెండా పాతాలన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, నాయకులు తోటకూరి పాండు కృష్ణ, ఆవుల సురంజన్ రెడ్డి, అభ్యర్థులు, వార్డుల అభ్యర్థులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు కాంగ్రెస్ - బెదిరింపుల వైపు బీఆర్ఎస్

**- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధికి సహకరించండి.**

**- కార్యకర్తలకు అండగా నేనున్నా..**

**- హుజురాబాద్, వీణవంక, ఇల్లందుకుంట, జమ్మికుంట మండలాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్.**

**- ఈ ప్రాంతం కాదని వెళ్ళిన వ్యక్తికి ఓటేద్దామా?**

**- ఆలోచించండి, కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించండి.**

**హుజురాబాద్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)**

ఈ నెల 17న జరిగే మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని తద్వారా గ్రామాల అభివృద్ధికి తాము మరింత తోడ్పడతామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజూరాబాద్ మండలంలోని మాందాడిపల్లి, రాజపల్లి, పోతిరెడ్డి పేట, జూపాక, జమ్మికుంట మండలంలోని మడిపల్లి,





వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, గ్రామస్థులు బాణాసంచాతో, డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి బీఆర్ఎస్ పార్టీ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, బెదిరింపు రాజకీయాలు చేయడం తప్పు, కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏం లేదని, కార్యకర్తల పై బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని అండగా నేనున్నా అని తెలిపారు. ఈ ప్రాంతంలో ఒక్కసారి ఓడిపోతే వెంటనే పక్క ప్రాంతానికి వెళ్ళిన నాయకుడు మనకు అవసరమా అని ప్రశ్నించారు 2 ఏళ్లలో తట్టెడు మట్టి తీయని కౌశిక్ రెడ్డి రాబోయే మూడేళ్లలో ఏం చేస్తాడని, కౌశిక్ రెడ్డికే దిక్కు లేదు అలాంటప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఏం ఉపయోగం ఉంటుందని, ఉరికి మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే ఊరు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బుధవారం పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమలాపూర్ మండలంలో ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**- గౌరవ అధ్యక్షులుగా డా,, మౌటం కుమారస్వామి**

**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 15)**

కమలాపూర్ మండల కేంద్రంలోని జై హనుమాన్ ఆటో యూనియన్ కార్యవర్గ ఎన్నిక. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలోని ఆటో యూనియన్ నూతన అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా దుంద్రా రాజును ఆటో యూనియన్ సభ్యులు ఐకమత్యంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డాక్టర్ మౌటం కుమారస్వామిని గౌరవ అధ్యక్షునిగా ఆహ్వానించి జై హనుమాన్ కమలాపూర్ ఆటో యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా దుంద్రా రాజును, ఉపాధ్యక్షులుగా కిన్నెర మహేందర్, గూడెం రమేష్‌లను, ప్రధాన కార్యదర్శిగా బండి శ్రీను, సహాయ కార్యదర్శి మౌటం అశోక్, ముఖ్య సలహాదారు వనం రాజును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దుంద్రా రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జై హనుమాన్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎన్నుకున్న ఆటో యూనియన్ నమ్మకంను నిలబెట్టుకొని యూనియన్ అభివృద్ధికి పాటుపడి నియమ నిబంధనలతో మెదులుతానని అంతేకాకుండా యూనియన్ సభ్యులకు తన కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.




# ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు

**- గ్రామ పంచాయతీ ఎన్నికలు 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం**

**- కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు**

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం.**

**హుజురాబాద్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం,ఐ.పి.ఎస్, భారతీయ నాగరిక్ సురక్ష సంహితలోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు 15-12-2025 సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి 17-12-2025 బుధవారం రాత్రి 11:59 గంటల వరకు అమలులో ఉంటాయి. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు



సహకరించాలని ఆయన కోరారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కార్పొరేటర్స్‌లు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక**



భారత ఐక్యత సమగ్రతకు కృషిచేసిన ఐక్యతమూర్తి భారత తొలి ఉప ప్రధాని భారతరత్న ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా రామంతపూర్ ప్రధాన రహదారిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు హబ్సిగూడ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి చింతకింది ప్రవీణ్ గడ్డం సాయికిరణ్ బండి పద్మ దారం వెంకటేష్ గుప్త పీసరి శంకర్ పుచ్చుల అశోక్ జి హరిబాబు నందికంటి శివ గడ్డం వెంకట్ సాయి తుమ్మలి రవి తోట శ్రీనివాస్ గుర్రం మహేష్ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గుప్తా తాల్ల బాలకృష్ణ గౌడ్ మత్తినేని జగదీష్ వల్లపు జగన్ యాదవ్ ఎంపటి శ్రీనివాస్ పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి పలుగుల అంజయ్య దర్శనాల సుధాకర్ ఉపేందర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేసిన రామచంద్ర రావు.



**శేర్లింగంపల్లి నియోజక వర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 15.**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు రాష్ట్ర కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే కౌన్సిల్ సమావేశాల సిద్ధత, పార్టీ కార్యక్రమాల అమలు, అలాగే ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తడం పై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజావిరోధి విధానాల పై గట్టి పోరాటం చేయాలని, ప్రజల తరఫున బీజేపీ కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేయాలని రామచంద్రరావు పిలుపునిచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ పరిధిలోని మౌలిక వసతుల సమస్యలు, అభివృద్ధి పనులలోని లోపాలు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశాలను కౌన్సిల్‌లో ప్రశ్నించి పరిష్కారాలు సాధించాలని సూచించారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి కార్పొరేటర్ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని ఆయన మార్గనిర్దేశం చేశారు.

## సాతాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లచ్చ వార్ సుహ సిని నితిన్ భారీ మెజార్టీతో గెలిచారు



**తెలంగాణ పత్రిక బోధన్. డిసెంబర్ 15.**

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా లచ్చువర్ సుహాసిని నితిన్ 150. ఓట్ల మెజారిటీతో గెలిచారు లుచ్చావా సువాసిని నితిన్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తానని సిసి రోడ్లు డ్రైనేజీలు ఇందిరమ్మ ఇల్లు మరియు గ్రామంలోని ఏవైతే పెండింగ్లో ఉన్న పనులు ఉన్నాయో వాటిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తన గ్రామను అభివృద్ధి చేస్తాను గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన ప్రజల వెన్నంటే ఉండి మరియు శాంతి భద్రతలను కలుపుకొని పోవటం లో కూడా ఆయన గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది లచ్చువర్ సుహాసిని నితిన్ గెలవడంతో పండగ వాతావరణం లాగా మారింది

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



దేవరుప్పుల, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సాంస్కృతిక సారధి కళాకారుడు జనగామ శంకర్ పిలుపునిచ్చారు. జనగామ కలెక్టర్, డిపిఆర్ఓ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని కడవెండిలో పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనగామ శంకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఒక పునాది రాయిని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా డబ్బు మద్యం సిరె సారే కోటర్ నోటుకు ఓటు హక్కును అమ్ముకోవద్దన్నారు. నచ్చిన వ్యక్తిని స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో వెళ్లి మన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాజాత ద్వారా ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకతను ఆయన వివరించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సార్ అది ప్రతినిధులు గట్ట గళ్ళ సంజీవ. భానోత్ గణేష్. కారుపోతుల సోమయ్య. కెమిడీ కనకరాజు.అనపర్తి సప్న. పన్నీరు కనుక రాజు. సల్ల చామంతి. చెదిరి పద్మ. సల్ల మమత. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల సమస్యలు సృష్టి స్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- ఎస్సై సిహెచ్ గణేష్



ముస్తాబాద్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక )

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఆదివారం రోజున కొందరు వ్యక్తులు అయిన ఆదిశేఖర్, ఆదికిషన్, తోట ధర్మేందర్‌లు ఒక గ్రూప్ గా, దేశెట్టి చంద్రశేఖర్, కోలా కృష్ణ, బొచ్చు ప్రశాంత్ అనువారు మరో గ్రూప్ గా ఏర్పడి గ్రామపంచాయతీ ఎలక్షన్స్‌లో ఎన్నికల గురించి ఒక గ్రూపు వారు మరొక గ్రూపు వారిని బూతులు తిడుతూ రోడ్డు మీద అందరూ చూస్తుండగా చేతులతో కొట్టుకోగా, ఇరు గ్రూపుల వారి పిటిషన్‌లో మేరకు కేసులు నమోదు చేసి వారందరినీ స్థానిక ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసామని, ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంగించినట్లయితే కేసులు నమోదు చేస్తామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.।

## మునిపల్లి మండలం చిన్నచల్మేడా గ్రామ నూతన సర్పంచ్ సోమవారం సంగారెడ్డి మంత్రి దామోదర్ రాజరాసింహను కలిశారు



సంగారెడ్డి డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం చిన్నచల్మేడా గ్రామ నూతన సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు గ్రామ పెద్దలు మహిళలతో కలిసి సోమవారం సంగారెడ్డి లోని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆయన నివాసంలో కలిశారు. మంత్రి గెలిసిన అభ్యర్థులకు శాలువలతో సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని ఆయన సూచించారు. గెలవడం ప్రజల కోసం ప్రజాసేవ కోసం అని ప్రజల పనులు చేస్తే మనల్ని ఆదరిస్తారని ప్రతి ఒక్క సర్పంచ్ కు మహిళలకు కూడా ముందంజలో ఉంటున్నటువంటి సర్పంచులు కూడా ఆయన చెప్పడం జరిగినది. గ్రామాన్ని అభివృద్ధి పరచుకోవడంలో సర్పంచుల ఆవశ్యకత ఎంతైనా ఉంటుంది కాబట్టి ఈ నాయకులైన ఈ సర్పంచ్ అయినా వారి యొక్క గ్రామాన్ని వారే సమానంగా పాఠశాలలు, క్రీడా మైదానాలు పంచాయతీ ఆఫీసులను మంచినీటి సౌకర్యాన్ని, కరెంటు మెరుగుపడేలా మరియు చెరువుల మరమ్మత్తులు రోడ్ల మరమ్మతు పనులను అన్నింటినీ బాగు చేస్తేనే మళ్లీ సర్పంచులు అవుతారు లేదంటే ఇక్కడికి ఆగిపోతారని ఆయన ఈత బోధ చేశారు. గ్రామ అభివృద్ధికి ఎంత తోడ్పడితే అంత మేలు ఉంటుం దని ఆయన సూచించారు.

## నీర్మాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరిక

దేవరుప్పుల, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను కాంక్షించి సోమవారం మండలంలోని నీర్మాల గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ విద్యాసాగర్ తో పాటు పలువురు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు మేడ లక్ష్మయ్య, ఎల్లమ్మలతో పాటు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ విద్యాసాగర్, బోగు బాలరాజు, కొత్త సమ్మిరెడ్డి, కట్ట ఐలయ్య, ఆరూరి నర్సింహులు, సింగరపు మధు ఉన్నారు. ఈ సందర్భంగా మేడ విద్యాసాగర్



మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చక కాంగ్రెసులో చేరుతున్నట్టు వెల్లడించారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ నాయకులకు గౌరవం దక్కలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ డబ్బులతో మనుషులను కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ విధానాలు నచ్చక ఎమ్మెల్యే, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు సమక్షంలో కాంగ్రెస్లో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి సభ్యులు సింగారపు రమేష్, వెంకన్న, బిక్షపతి గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త దయాకర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్, దేవరుప్పుల మండల మాజీ బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన వెంకన్న, యూత్ అధ్యక్షులు నల్ల రాజు, నీర్మాల కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్ - మదీనాగూడ డివిజన్స్ పరిధిలో పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి లైట్ల సమస్యల పై అధికారులకు ప్రజావాణి లో వినతి

- బిజెపి నాయకులు బోయిని మహేష్ యాదవ్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 15.

మదీనాగూడ / హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ బస్తి ప్రాంతాల్లో నెలకొన్న పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి లైట్లు మరియు పార్కుల నిర్వహణ సమస్యల పై బిజెపి రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు.హుడా కాలనీ, శాంతినగర్, గంగారం, సుభాష్ నగర్, ఇంజనీర్స్ ఎంక్లేవ్, ఆర్టీసీ కాలనీ, మదీనాగూడ విలేజ్, రామకృష్ణ నగర్, మంజీరా పైప్‌లైన్ రోడ్ తదితర ప్రాంతాల్లో నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన



చోట్ల కొత్త రోడ్లకు టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే చెత్త ఆటోలు సక్రమంగా రాకపోవడం వల్ల చెత్త కుప్పలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వీధి లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని, లైట్లను నిరంతరం తనిఖీ చేసి వెంటనే రిపేర్ చేయాలని సూచించారు. పార్కుల నిర్వహణలో పారదర్శకత పాటించి, లైటింగ్ మరియు నిర్వహణ బాధ్యతలను అలాగే పై తెలిపిన సమస్యలన్నిటిని సమర్థవంతంగా చేపట్టాలని చందానగర్ డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు రమణయ్య, పవన్, సత్యనారాయణ రాజు, సురేష్ కురుమ,పాలం రామ్ రెడ్డి రామచందర్ రెడీ శ్రీనివాస్, శివ చందు, కుమార్, మల్లేషన్న, రమేష్, దేవేందర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 15.

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే విద్యా చాలా అవసరం.మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్. మన భవిష్యత్తును మంచిగా మలుచు కోవాలన్న, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్న విద్య ద్వారానే సాధ్యం.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈరోజు చందా నగర్ డివిజన్, సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థిని , విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేసిన మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి చదువుకుంటే ఈ పోటీ ప్రపంచంలో అన్నిటిని





ధైర్యంగా ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు బాటలు వేసుకోగలమన్నారు, రానున్నది ఏ.ఐ ప్రపంచమని మన భవిష్యత్తును ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా చూసుకోవాలంటే ఇప్పటి నుండే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని చదువుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని అన్నారు, మీరు మంచిగా చదువుకుని భవిష్యత్తులో మంచి ఉన్నతమైన పదవులలో ఉంటే మీరు కూడా కొంతమందికి మంచి చేసే అవకాశం ఉంటుందన్నారు,విద్య అనేది పేదరికాన్ని జయించే శక్తివంతమైన సాధనం. ఈ చిన్న సహాయం ద్వారా, మన విద్యార్థులు గొప్ప విజయాలు సాధిస్తారని, దేశానికి మంచి పౌరులుగా ఎదుగుతారని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు, మీకు రాబోయే రోజుల్లో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న సందయ్య మెమోరియల్ ట్రస్ట్ తరపున మీకు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అనంత రెడ్డి, ఎల్లేష్, వసంత్ యాదవ్, రామచంద్ర రెడ్డి, నరేందర్ , ప్రసాద్, రమణయ్య, శ్రీనివాస్ ,రామ్ రెడ్డి, గణేష్, శ్రీనివాస్, పద్మ,రాము మొదలగు వారు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా డివిజన్ల విభజన ప్రక్రియ చేసిన కాంగ్రెస్

- జీహెచ్ఎంసీ పరిధిలోకి పలు డివిజన్ల కలుపుతూ.
- ఉన్న డివిజన్లు విభజిస్తూ ఇష్టారీతిగా.
- 300 డివిజన్లు గా విభజించిన కాంగ్రెస్ ప్రభుత్వం.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 15.

జనాభా ప్రాతిపదికన విభజించారా లేకా ఓటర్ల జాబితా ప్రకారం విభజించారా ,ఏ ప్రాతిపదికన విభజించారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. గత కొన్ని రోజుల క్రితం ఓ.ఆర్.ఆర్. లోపల ఉన్న ప్రాంతాలను జీహెచ్ఎంసీ పరిధిలోని తీసుకువస్తూ ఉన్న డివిజన్లు విభజిస్తూ ఇష్టారీతిగా 300 డివిజన్లు విభజిస్తూ డివిజన్ల సరిహద్దులను ప్రకటిస్తూ ఇచ్చిన జీవో పై అభ్యంతరాలను తెలుపుతూ ఈరోజు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ గారికి మరియు మాజీ శాసనసభ్యులు , బీజేపీ తెలంగాణ డెలిమిటేషన్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కి మరియు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని పలు డివిజన్ల విభజన ప్రక్రియ సరిగా చేపట్టలేదని , సరిగా సరిహద్దులను ఏర్పాటు చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ



కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా అని అడ్డగోలుగా డివిజన్ల విభజించడం సరైన పద్ధతి కాదన్నారు, శేరిలింగంపల్లి డివిజన్ విభజన లో దాదాపు 70,000 ఓటర్లు అలాగే ఉన్నారన్నారు, మసీద్ బండ డివిజన్ 12 బూతులకే పరిమితమైందని, కావున శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహ కల్ప, ఆరంభ టౌన్ షిప్ ,సందయ్య నగర్, సురభి కాలనీ నుండి గోపి చెరువు నాలా మీద నుండి చాకలి చెరువు నాలా మీదగా అరబిందో గ్రేటర్ కమ్యూనిటీ లను మసీద్ బండ డివిజన్ లో కలపాలని, అలాగే బి. కే ఎన్క్లేవ్ డివిజన్ ను మక్త గ్రామస్థుల కోరిక మేరకు మక్త మహబూబ్ పేట్ డివిజన్ గా మార్చాలని కోరామన్నారు,అలాగే మాత్ర శ్రీ నగర్ డివిజన్ సరిహద్దుల ఏర్పాటు కూడా గందరగోళంగా ఉందన్నారు, అసలు ఈ డివిజన్ల విభజన ప్రక్రియ జనాభా ప్రాతిపదికన విభజించారా లేకా ఓటర్ల జాబితా ప్రకారం విభజించారా ,ఏ ప్రాతిపదికన విభజించారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, గూగుల్ మ్యాప్ తో డివిజన్లను విభజించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు, విభజన ప్రతిపాదన పెట్టినప్పుడు కనీసం ప్రజల నుండి గాని పొలిటికల్ పార్టీల నుండి గానీ సలహాలు ,సూచనలు తీసుకోవాలి అనే సోయా లేకుండా పోయిందన్నారు, మీరు ఇచ్చిన సరిహద్దుల లో ఏ కాలనీ , ఏ బస్తీ ఏ డివిజన్ పరిధిలోకి వెళుతుందో కనీసం ప్రభుత్వానికైనా తెలుసా అని ప్రశ్నించారు, ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక జరిగినా మీ పార్టీ నీ, మీ ప్రభుత్వాన్ని ప్రక్కకు కూర్చోబెడతారన్నారు, తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని మీరు చేస్తున్న ప్రతి ఒక్కటి గుర్తుపెట్టుకుని అన్నింటికీ ఒక్కరోజు సమాధానం చెబుతారని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, బుచ్చి రెడ్డి, కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్,ఆంజనేయులు సాగర్, గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, పద్మ, శ్రీనివాస్, రవి నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో సమస్యలపై కార్పొరేటర్ పర్యటన

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక**

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ బస్ రూట్‌లోని 14వ బ్లాక్‌లో ఇటీవల వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కారణంగా రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బూరుగడ్డ పుష్పనగేష్ రోడ్డును మంజూరు చేయించి త్వరలో పనులు ప్రారంభించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ డీఈ కృష్ణవేణి, ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్స్పెక్టర్ బోగేష్, సానిటేషన్ సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించి



పెండింగ్ పనులను పరిశీలించారు. పర్యటనలో బస్తీ వాసులు కొత్త కరెంటు పోల్ అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోల్ దూరంగా ఉండటంతో సర్వీస్ వైర్ తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఆదేశించారు. అలాగే సానిటేషన్ సిబ్బంది సరిగా రావడం లేదని, చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోతుందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలన్నింటినీ ఈ వారంలోనే పరిష్కరిస్తామని, సీసీ రోడ్ పనులు మరియు కరెంటు పోల్ పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీటర్, సామ్రాట్, సత్తయ్య, బసప్ప, చాకలి నర్సింహ, పవన్, నర్సింహ, తేజ, రాము, బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధిలో నాగరాల ముందుంటుంది

**– సర్పంచ్ అభ్యర్థి గుంటి మహదేవ్**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా తేదీ 15 డిసెంబర్ 2025**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుంటి మహదేవ్ అను నేను నాగరాల గ్రామ ప్రజలకు నా నమస్కారాలు గ్రామ ప్రజలారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నింటికీ మించిన ఆయుధం ఓటు మనందరికీ ఇచ్చాడు. ఈ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలంటే ఒక్క ఓటే మన ఆయుధం. కాబట్టి ఆ ఓటును సరైన పద్ధతిలో ఉపయోగించుకుంటే మన గ్రామ సమస్యలన్నీ తీర్చుకోవడానికి వీలవుతుంది. నన్ను కన్న ఊరికి నా వంతు నేను సహాయపడాలని సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను. మీ అందరి స్వచ్ఛమైన మనసుతో కన్న కొడుకుల ఆశీర్వదించి నాకు కేటాయించిన కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి, వేయించి అలాగే వార్డు మెంబర్లకు వారికి కేటాయించిన గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరుచున్నాను. నేను గెలిచిన తర్వాత మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, మీ సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు శ్రమిస్తాను అని మాట ఇస్తున్నాను. గ్రామంలో అనేక సమస్యలు నా దృష్టికి వచ్చాయి. వాటిని 100% తీర్చడానికి పనిచేస్తాను. మన గ్రామం ముంపు గ్రామం కావడం వలన సోషల్ ఎకనామిక్ సర్వే తప్పు చేయడం వలన చాలామందికి ప్లాట్స్ మరియు పునరావాసం రాలేదు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్లాట్లు మరియు పునరావసం రావలసి ఉండెను అందులో కొంతమందికి రాలేదు. వారందరికీ చట్టపరమైన పునరావాసం ఇప్పిస్తాను. ప్లాట్స్ కూడా ఉన్నవి పంపిణీ చేసి, ఇంకా ఎవరైనా మిగిలితే వారికి ప్లాట్ యొక్క కాస్ట్ ఇప్పిస్తాను. మూడు సెంటర్లుగా ఉన్న మన గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయిస్తా. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తా. మూడు సెంటర్లలోని అన్ని ఆలయాల అభివృద్ధికి మరియు పాఠశాలల అభివృద్ధికి పాటుపడుత. కొన్ని సంవత్సరాలు గా అర్హులైన పింఛన్దారులకు పెన్షన్ లు మంజూరు చేయిస్తా. కుల సంఘాల భవనాలు, యువజన సంఘాల భవనాలు ఏర్పాటు చేయిస్తా. రెగ్యులర్‌గా డ్రైనేజీ, నాణ్యమైన మంచినీటి, నాణ్యమైన విద్యుత్తు అంతరాయం లేకుండా చూస్తాను. స్వచ్ఛ నాగరాలకు 100% నెరవేరుస్తా. ప్రభుత్వం తరఫున రైతులకు కల్పిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటాను. మూడు సెంటర్లలో



గ్రంథాలయాలు ఏర్పాటు చేయిస్తాను. పోటీ పరీక్షలకు సిద్ధపడే ప్రతి విద్యార్థికి ఫ్రీ కోచింగ్ ఇప్పిస్తాను. ఆరోగ్యపర మైనటువంటి విషయాల్లో ఇతర గ్రామాలపై ఆధారపడకుండా మన మూడు సెంటర్లలో ఆర్ఎంపీ డాక్టర్ల ఏర్పాటు చేయిస్తా. అంతేకాకుండా ఇంకా గ్రామానికి ఏ అభివృద్ధి కార్యక్రమం అవసరమైన తప్పకుండా నేను నెరవేర్చుతాను అని మీకు మాట ఇస్తున్న అందరితో భేదాభిప్రాయాలు లేకుండా స్నేహపూర్వకంగా అన్ని కులాలు మతాలను కలుపుకొని ముందుకు పోతాను అని మాట ఇస్తున్న ఇక మిగిలిందల్లా డిసెంబర్ 17 తారీకు రోజు మీరందరూ కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేయించడమే. ఎంతోమంది నాకోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనిచేస్తున్న వాళ్ళందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మట్టి దందా చేస్తున్న నమిశ్రీ

**– అక్రమాలను అడ్డుకోవాలి-మైనింగ్ అధికారుల తీరుపై సీపీఐ ఆగ్రహం**
**– అధికారులు కుమ్మక్కై మట్టి మాఫియాకు సహకరిస్తున్నారు..తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం**
**– సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి**

**రంగారెడ్డి డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్,సర్వే నంబర్ 38లో నిబంధనలకు విరుద్ధంగా,ఎటువంటి అనుమతులు లేకుండా నమిశ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ సంస్థ చేస్తున్న అక్రమ మట్టి త్రవ్వకాలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి భగ్గుమంది.అక్రమాలను అరికట్టాలని మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ,సోమవారం ఆటోనగర్‌లోని నిర్మాణ స్థలం వద్ద సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి అధ్యక్షతన భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ నిర్మాణ సంస్థ,అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మన్సూరాబాద్ రెవెన్యూ పరిధిలోని ఆటోనగర్ సర్వే నంబర్ 38లో సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో ఈ నిర్మాణ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ త్రవ్వకాలు చేపట్టిందని దాదాపు 88,191 మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా త్రవ్వినట్లు సాక్షాత్తు మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్లే నిర్ధారించినా,ఇప్పటి వరకు కఠిన చర్యలు



లేకపోవడం శోచనీయమన్నారు.నియోజకవర్గ కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జనావాసాల మధ్య ఎటువంటి సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా,జిలిటెన్ స్టిక్స్ ఉపయోగించి బ్లాస్టింగ్ చేస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తూ అధికారుల కళ్లు గప్పడానికి పగలు మట్టిని తవ్వి డంప్ చేయడం,రాత్రికి రాత్రే టిప్పర్ల ద్వారా తరలించడం నిత్యకృత్యంగా మారిందన్నారు.పోలీసు,రెవెన్యూ,మైనింగ్ జిహెచ్ఎంసి అధికారుల సమన్వయ లోపం,నిర్లక్ష్యం వల్లే ఈ మట్టి మాఫియా రెచ్చిపోతోందని ఆరోపించారు.మైనింగ్ అధికారులు నోటీసులు ఇచ్చామంటూ కాలయాపన చేస్తున్నారని 15 రోజుల తర్వాత డిమాండ్ నోటీసు ఇస్తామని చెబుతూ,ఈలోగా దొంగచాటుగా మట్టిని తరలించుకోవడానికి పరోక్షంగా సహకరిస్తున్నారన్నారు.గతంలో విధించిన లక్షల రూపాయల జరిమానాను కూడా వసూలు చేయడంలో అధికారులు విఫలమయ్యారు.ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదంటే,దీని వెనుక ఎంత పెద్ద లాబీయింగ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.మైనింగ్ వారు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటామని పోలీసులు,నోటీసుల పేరుతో మైనింగ్ అధికారులు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు.తక్షణమే సర్వే నంబర్ 38లో జరుగుతున్న అక్రమ త్రవ్వకాలను నిలిపివేయాలని,అక్రమ మట్టి రవాణాకు పాల్పడుతున్న వాహనాలను సీజ్ చేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన "నమిశ్రీ" సంస్థ నుండి రావాల్సిన జరిమానాను వడ్డీతో సహా వసూలు చేయాలని,బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిర్మాణ సంస్థ యాజమాన్యంపై,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మైనింగ్,రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే,రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్సి మైనింగ్ కార్యాలయాలను ముట్టడిస్తామని,అక్రమ రవాణాను మా కార్యకర్తలే అడ్డుకుంటారని శాంతియుతంగా చేస్తున్న ఈ నిరసనను అలుసుగా తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హయత్నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి,ఏఐటీయూసీ ఎల్ బి నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి,సహాయ కార్యదర్శులు మత్రి శోభన్,కర్నె సుజాత,జిల్లా కార్యవర్గ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్,హయత్నగర్ మండల ఏఐటీయూసీ కార్యదర్శి గోల్కొండ నాగరాజు,వివిధ శాఖ కార్యదర్శులు పారిజాత, అరుణ, యమున, సౌజన్య,కళ్యాణి,సౌజన్య,అంకన్న,ఉపేందర్,సీపీఐ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎడపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కందగట్ల రామచందర్ కి ఘన సన్మానం

**తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 15 ఎడపల్లి మండలం :**



బోధన్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ సర్పంచులకు సోమవారం రోజున ఎం పి ఆర్. కార్యాలయంలోని బిజెపి పార్టీ అధ్యక్షులు మెడపాటి ప్రకాష్ రెడ్డి చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలో గెలుపొందిన ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్ మరియు గ్రామ వార్డు సభ్యులు కలిసి బిజెపి పార్టీ అధ్యక్షులు మేడపాటి ప్రకాష్ రెడ్డి కి పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. అనంతరం పార్టీ అధ్యక్షులు గ్రామ వార్డ్ సభ్యులు కు సర్పంచ్ కందగట్ల రామచందర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మొదటి విడత గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో నియోజక వర్గంలోని 14 లు, గ్రామ సర్పంచ్ స్థానాలు గెలుచుకుంది తెలిపారు. భవిష్యత్తులో మరింత బిజెపి పార్టీని బలోపేతం చేసి జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చాటుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, బిజెపి నాయకులు శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడవెండిలో ప్రాచీన శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల, డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

మండలంలోని కడవెండి గ్రామంలోని ప్రాచీన శివాలయాన్ని సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్సి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రస్తుత పరిస్థితిపై గ్రామస్తులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో శివాలయానికి చెందిన భూములు కబ్జాకు గురవడం, ఆలయ పరిధిలో అన్యాయంగా దున్నివేతలు జరగడం వంటి ఘటనలు చోటు చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. శివాలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని, ఆలయ గౌరవాన్ని కాపాడుతూ సంప్రదాయ వైభవాన్ని తిరిగి తీసుకువస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు యండి. దావూద్



**తెలంగాణ దినపత్రిక డిసెంబర్ 15 నిజాంసాగర్ మండలం:**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా మాజీ సర్పంచ్ కీర్తి శేషులు ఏలే సంగమేశ్వర్ గారి సతీమణి కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారి అమ్మగారైన ఏలే సుగుణమ్మ (436) ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్ గా గెలుపొందిన సుగుణమ్మ గారికి మరియు డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ గారికి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు యండి.దావూద్ ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఏలే సుగుణమ్మ మరియు జిల్లా డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ దావూద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తలు సమావేశం



**భిక్కనూరు డిసెంబర్ 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**

భిక్కనూరు పట్టణం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో ఏఎన్ఎం ఎంఎల్ హెచ్పి ఎంఎల్ హెచ్పి లకు ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ దివ్య మేడం హెచ్ పి వి వాక్సినేషన్ గురించి మరియు ఈనెల 18వ తారీకు నుండి మొదలయ్యే ఎల్సిడిసి కార్యక్రమం గురించి ఆరోగ్య సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. నూతనంగా ప్రభుత్వం 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి వాక్సినేషన్ ఇవ్వడానికి నిర్ణయించారు లబ్ధిదారులను గుర్తించడానికి ప్రతి ఆశ కార్యకర్త ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించవలసిందిగా ఆరోగ్య కార్యకర్తలకు తెలిపినారు. మరియు లేప్రోజీ కేసు డిటెక్షన్ కాంపెయిన్ ఈనెల 18వ తారీఖు నుండి 31 వ తారీకు వరకు ప్రతి ఇంటికి శరీరంపై మచ్చలున్న వ్యక్తులను గుర్తించి వారిని సంబంధిత వైద్యులకు చూయించి నిర్ధారించవలెనని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 41ఆశాలు ఆరోగ్య కార్యకర్తలు, ఎం.ఎల్. హెచ్.పి లు సూపర్వైజర్ సువర్ణ మరియు ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట రమణ పాల్గొన్నారు.

# రన్నింగ్‌లో ఉన్న ఆర్టీసీ బస్సు నుంచి దిగిన విద్యార్థి తలకు గాయాలు



**చండూరు, డిసెంబర్ 15 తెలంగాణ పత్రిక**

చండూరు మండలం కొండాపురం గ్రామానికి వెళ్ళవలసిన జి పావని 19 వయసు నల్గొండ బస్సు ఎక్కడంతో బస్టాండ్ నుండి బయలుదేరి నల్గొండ రూట్‌లో వెళ్తున్నది గమనించి అకస్మాత్తుగా కదులుతున్న బస్సులో నుంచి దిగడంతో కింద పడితలకు గాయాలవడంతో స్థానికులు చూసి 108 అంబులెన్స్‌లో విద్యార్థిని తీసుకెళ్లి చండూరు ప్రాథమిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించారు.

## మూడవ దశ సర్పంచ్ ఎన్నికలు జరిగే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించండి



డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుంది. ఈరోజు అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు వస్తున్నాయి.. సన్న బియ్యం ,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో పథకాలు అమలవుతున్నాయి.. ఇంకా భవిష్యత్ లో అనేక కార్యక్రమాలను కొనసాగిస్తుంది.. మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్న..

## 3911 స్థానాల్లో గెలిచింది 6.5 శాతం

-కేవలం 236 స్థానాల్లోనే విజయం

-రెండు, మూడు జిల్లాల్లోనే ప్రభావం

-తక్కువ స్థానాలతో బిజెపికి ఘోర పరాభవం

హైదరాబాద్,డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక):

తెలంగాణ పంచాయతీ పోరులో కమలం వాడిపోయింది. తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపిలు ఉన్న బిజెపి పల్లెల్లో మాత్రం పట్టుకోల్పోయింది. గ్రామ పంచాయతీలకు జరిగిన రెండు విడతల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచిన సీట్లలో కనీసం సగం కూడా సాధించలేక ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. తొలి విడతలో దారుణంగా ఓటమిపాలైన బిజెపి కేవలం 189 పంచాయతీల్లో గెలుపొందింది. రెండో విడతలోనూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికలు జరిగిన 3,911 స్థానాల్లో కేవలం 236 స్థానాల్లో (6.5 శాతం) మాత్రమే బిజెపి మద్దతుదారులు విజయం సాధించగలిగారు. ఆదిలాబాద్, మంచిర్యాల మినహా మిగిలిన ఏ జిల్లాలోనూ బిజెపి కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. రెండు విడతల్లో ఆ పార్టీ కేవలం 435 స్థానాలతో సరిపెట్టుకున్నది. రెండు విడతల్లో స్వతంత్ర అభ్యర్థులు 1,161 స్థానాల్లో గెలుపొందారు. అందులో సగం కూడా బిజెపి కి రాకపోవడం కమలనాథుల దయనీయస్థితికి అద్దంపడుతున్నది. కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గమైన కరీంనగర్‌తోపాటు ఎంపి ఈటల గతంలో ప్రాతినిథ్యం వహించిన హుజూరాబాద్‌లోనూ బిజెపి మద్దతుదారులు ఓటమిపాలవడం చర్చనీయాంశమైంది. మరో ఎంపి రఘునందన్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్న మెదక్‌లో కనీసపోటీ ఇవ్వక పోవడంతో బిజెపి ఉనికి ప్రశ్నార్థకమైంది. బిఆర్‌ఎస్ పని అయిపోయిందని, ప్రత్యామ్నాయం తామేనని ఊదరగొట్టే బిజెపి రాష్ట్ర నేతల మాటలు కేవలం వట్టివేనని రెండు విడతల పంచాయతీ ఎన్నికల ఫలితాలతో ఖరారయిపోయింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 30 శాతానికిపైగా ఓట్లు సాధించడం, 8 సీట్లలో గెలుపొందడం గాలివాటమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముమ్మందు తెలంగాణలో ఆ పార్టీ ప్రభావం నామమాత్రమేని పేర్కొంటున్నారు.

## ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

-విశ్రాంతి వేళ ప్రత్యేక పూజలపై సుప్రీం ఆగ్రహం

డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక):

ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఖతం

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి, రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఓడిపోయిందని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రెండు విడతల్లో జరిగిన పంచాయతీ పోరులో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని మూడో విడతలోనైనా గౌరవప్రదంగా గెలవాలనే ఉద్దేశంతో కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారని, కేవలం పరువు కోసమే ఈ సమ్మేళనం జరుపుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లాలో 83 స్థానాలు గెలిచామని గొప్పలు చెప్పుకుంటున్నారని వారి పేర్లు చెప్పగలవా అని కేటీఆర్ కు ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. ఎన్నికల్లో గెలువ లేక అంకెల గారడీతో తప్పుడు సమాచారం ఇస్తూ పరువు నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. తన నియోజకవర్గంలో ఒక్క సీట్ అయినా ఎక్కువ గెలిచి పరువు కాపాడుకోమని సవాల్ చేశారు. మూడు విడతలు అయ్యాక ఆత్మీయ సమ్మేళనం పెట్టుకోవాలని కానీ రెండు విడతల్లో పోయిన పరువును కాపాడుకోవడం కోసమే కేటీఆర్ ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావిస్తూ ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదిస్తే దానిని కేటీఆర్ చూస్తూ ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. . తాను ఓడిన గెలిచిన ప్రజల మధ్య ఉన్నాను తప్ప ప్రజలను విడిచి పట్టణానికి పారిపోలేదని కేటీఆర్ ను ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు.




యువరాజుగా చక్రం తిప్పిన కేటీఆర్ 2023 ఎన్నికల్లో తనకు మెజారిటీ ఎందుకు తగ్గిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత చెల్లి టిఆర్ఎస్ పార్టీని వదిలిపోయిందని ఆ పార్టీలో ఇంకా ఎవరు ఉంటారని పేర్కొంటూ కవిత కామెంట్స్ కు సమాధానం చెప్పలేకపోతున్నావన్నారు. ఫ్రస్టేషన్లో ఏదో మాట్లాడుతున్నాడని వారిలాగా సర్పంచ్లను తాము ఇబ్బందులకు గురి చేయమని స్పష్టం చేశారు. హత్య రాజకీయాలపై మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయకుని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే చంపడానికి ప్రయత్నిస్తున్న వారు హత్యా రాజకీయాల గురించి మాట్లాడతారా అని దుయ్యబట్టారు. గ్రామాల్లో సర్పంచులు ప్రమాణ స్వీకారం చేయకముందే, మూడో విడత ఎన్నికలు పూర్తి కాకముందే లీగల్ సెల్ ఏర్పాటు చేస్తానంటూ కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. భూ కబ్జాలపై తన చెల్లెలు వేసిన ప్రశ్నల వర్షానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సొంత ఊరిలో అలాగే బిజెపి అభ్యర్థి సొంత ఊరిలో, గత తమ పార్టీ ఎమ్మెల్యే ఊరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచారని పేర్కొన్నారు. 8 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రంపై భారం పెట్టి పోయారని, పదేళ్లలో పది రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. గత ప్రభుత్వ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. మూడవ విడతలో కూడా కాంగ్రెస్దే పైచేయిగా నిలుస్తుందని వివరించారు.

## కరోనా వ్యాక్సిన్ కాదు.. యువత ఆకస్మిక మరణాలకు కారణమేంటో తేల్చేసిన ఎయిమ్స్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఈ మధ్య కాలంలో యువత నడివయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. కండలు తిరిగిన శరీరాలను కూడా అకాల మరణాలు కబళిస్తున్నాయి. ఈ సడెన్ డెత్స్‌కు ప్రధాన కారణం కరోనా, కరోనా వ్యాక్సినే అనే ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతుంది. కానీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS) తన పరిశోధనలో ఈ మరణాలకు సంబంధించి భయంకరమైన నిజాలను బయటపెట్టింది. ఇంతకీ ఆ రిపోర్ట్ లో ఏముంది ? ఎయిమ్స్ వైద్యుల పరిశీలనలో గుర్తించిన అంశాలేంటీ? నిజంగా కరోనా వల్లే ఇన్ని సడెన్ డెత్స్ జరిగాయా? తెలుసుకుందాం పదండి ఈ మధ్య కాలంలో జరుగుతున్న ఆకస్మిక మరణాలపై కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. జీవన ప్రయాణం అర్థాంతరంగా ముగిసిపోవడానికి అసలు కారణాలు ఏంటో ఢిల్లీలోని ఎయిమ్స్ తేల్చేసింది. 2018 నుంచి 2022 మధ్య జరిగిన 3,800కి పైగా అకాల మరణాలపై ఎయిమ్స్ అధ్యయనం చేసింది. వారిలో 45 ఏళ్ల లోపు మరణించిన వారిలో దాదాపు సగం మంది చావుకు




ప్రధాన కారణం గుండె సంబంధిత వ్యాధులేనని కుండా బద్దలుకొట్టింది. ఇన్ని రోజులు ప్రజల్లో ఉన్న అపోహలన్నీ అబద్ధమని తేల్చింది. గుండె సంబంధిత వ్యాధులతో 42.6%, ఊపిరితిత్తుల సంబంధిత ఇన్ఫెక్షన్స్ తో 21.5%, ఇతర కారణాల తో 35.9% మంది చనిపోయారని తేల్చింది. వీరందరి చావుకి కోవిడ్ అసలు కారణమే కాదని రిపోర్ట్ ఇచ్చింది. ఒకప్పుడు వృద్ధాప్య సమస్య అనుకున్న గుండె జబ్బులు ఇప్పుడు యంగ్ ఇండియాను దహించివేస్తున్నాయి. మరి దీనికి ప్రధాన కారణం ఏంటంటే ప్రస్తుత లైఫ్‌స్టైలే అంటున్నారు వైద్యులు. అవును మారుతున్న లైఫ్‌స్టైల్, సిగరెట్, మద్యం, స్ట్రెస్, నిద్ర లేకపోవడం, జంక్ ఫుడ్ ఇవన్నీ యూత్ ను రిస్క్ ఫ్యాక్టర్ లోకి దించుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. 2018 నుంచి 2022 మధ్యలో మరణించిన యువతలో 57 శాతం స్మోకింగ్, 52 శాతం ఆల్కహాల్ సేవించే వారు ఉన్నట్లు ఎయిమ్స్ పరిశోధనలో తేలింది. ఉరుకులు పరుగుల జీవితంలో ఆహారపు అలవాట్లు అదుపు తప్పాయనీ, వ్యాయామం వదిలేశారని.. అందుకే గుండె నిట్టూరుస్తోందంటున్నారు. ఈ అజాగ్రత్తే గుండెపోటును ఆహ్వానిస్తోంది అని ఎక్స్పర్ట్స్ చెబుతున్నారు. గుండె జబ్బులను చిన్న చూపు చూడొద్దనీ, లక్షణాలు లేవని లైట్ తీసుకోవద్దనీ, సిగరెట్,ఆల్కహాల్ అలవాటును మానేసి.. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండని వైద్యుల సలహా ఇస్తున్నారు. ఐతే ఇప్పుడు 18-44 ఏళ్ల మధ్య వయసు వారే సడెన్ డెత్స్ తో చనిపోతున్నారని.. పిల్లల లైఫ్ స్టైల్ లో మార్పు రాకపోతే చిన్నారుల్లో కూడా ఈ సడెన్ డెత్స్ జరుగుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి పిల్లలకు ఇప్పటి నుంచే వ్యాయామంతో మైండ్ బాడీని మేల్కొల్పేలా చేయమని చెబుతున్నారు ,స్క్రీన్ టైమ్ తగ్గించి ఫిజికల్ యాక్టివిటీ పై దృష్టి పెట్టాలని తల్లి తండ్రుల కు వైద్యులు సూచిస్తున్నారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ కార్డియాక్ స్క్రీనింగ్ చేయించుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని ముఖ్యంగా.. ఒత్తిడిని తగ్గించుకోవడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. AIIMS అధ్యయనం ఒక ఘాటైన హెచ్చరిక.. మీ గుండె బలమైన గోడలా నిలబడాలంటే, మీ జీవనశైలిని మార్చుకోవాలి అని వైద్యులు సలహా ఇస్తున్నారు .ఈ గుండె చప్పుడు ఆగకూడదు. జాగ్రత్త పడండి, ఆరోగ్యంగా ఉండండి. లేకపోతే మృత్యు ఘంటికలు వినిపించడం ఖాయం అని హెచ్చరిస్తుంది తాజా ఎయిమ్స్ రిపోర్ట్.

# టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

-నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి

-ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్

హైదరాబాద్,డిసెంబర్ 15(తెలంగాణ పత్రిక):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియతిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజనీర్లను,వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్టక్చురల్ వర్క్ పూర్తయిందని,95శాతం బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని, 60శాతం , ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్స్ 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70శాతం శాతం పూర్తయ్యాయని చెప్పారు. 2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ..ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట ఆర్ అండ్ బి సి.ఈ





లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఈ.ఈ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు,ఆఇఅ ఇన్ఫ్రాస్టక్చుర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.